జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 27 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 111 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:55 AM , సూర్యాస్తమయం : 06:50 PM. దిన ఆనందాది యోగము : లంబన యోగము , ఫలితము: తలచిన పనులలో సమస్యలు వస్తాయి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత

**ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం**

న్యూఢిల్లీ,జూన్ 26(ప్రజాజ్యోతి): రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను

మిగతా1 2లో..

## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త

**రూ.180.38 కోట్ల మెడికల్ రియంబర్స్‌మెంట్ విడుదల**
**దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట**

హైదరాబాద్,జూన్26(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌గా ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్

మిగతా 2లో..

## షాంఘై సదస్సులో రాజ్‌నాథ్ సంచలన నిర్ణయం

- పహల్గామ్ ప్రస్తావన లేకపోవడంపై నిరసన
- జాయింట్ డాక్యుమెంట్‌పై సంతకానికి నిరాకరణ



బీజింగ్,జూన్ 26(ప్రజాజ్యోతి): చైనా పర్యటనలో ఉన్న భారత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ షాంఘై సహకార సంస్థ సదస్సులో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ద్వైపాక్షిక ఒప్పందపై సంతకాన్ని తిరస్కరించారు. షాంఘై సమావేశంలో పహల్గాం ఉగ్రదాడి, సీమాంతర ఉగ్రవాదం గురించి ఆయన కీలక ప్రసంగం చేశారు. సమావేశం అనంతరం దీనిపై జాయింట్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేశారు. అయితే, అందులో పహల్గాం ప్రస్తావన లేకపోవడంతో ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్‌నాథ్

మిగతా 2 లో..

# స్కూల్స్, కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత

## ఫీజులు వసూళ్లే కాదు.. పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే

- అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి
- మదక ద్రవ్యాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తప్పవు
- మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి
- యువతను ఉజ్వల భవిష్యత దిశగా నడిపించాలి
- డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి అండగా నిలవాలి
- యువతకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపు
- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం







హైదరాబాద్,జూన్ 26(ప్రజాజ్యోతి): స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. ఫీజులు తీసుకుంటాం.. బాధ్యత తీసుకోం అంటే కుదరదని హెచ్చరించారు. బిహేవియరల్ ఛేంజెస్ గురించి చెప్పే సైకాలజీ ప్రొఫెషనల్స్ ను నియమించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పును గమనించాల్సిన బాధ్యత టీచర్లది, యాజమాన్యాలదేనని అన్నారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢిల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా

మిగతా 2 లో..

## మరో మూడేళ్లు సిఎం రేవంత్ రెడ్డే

**ఆ తరవాత ఛాన్స్ కోసం నేను ప్రయత్నిస్తా**
**జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**

హైదరాబాద్,జూన్26(ప్రజాజ్యోతి): మరోమూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం

మిగతా 2 లో..

## వైద్యశాఖలో పలు పోస్టుల భర్తీ

**నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం**

హైదరాబాద్,జూన్ 26(ప్రజాజ్యోతి): డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టుల భర్తీకి వైద్యారోగ్యశాఖ పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రెండు నోటిఫికేషన్‌లను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్, 4 స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

- దేశంలో ప్రజాస్వామ్యం అత్యుతన్నదమైనది
- సుప్రీం ప్రధాన న్యాయమూర్తి గవాయ్ వ్యాఖ్య



ముంబై,జూన్ 26(ప్రజాజ్యోతి): భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి.
కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నతమైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయపడ్డారు. '

## నగరంలో ఆషాడ బోనాల సందడి

**గోల్కొండలో తొలిబోనం సమర్పించిన కవిత**

హైదరాబాద్,జూన్ 26(ప్రజాజ్యోతి): ఆషాఢ మాసం బోనాలు భాగ్యనగరంలో ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో తొలి బోనంతో బోనాల సందడి ప్రారంభమైంది. తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నగరంలో సందడి మొదలయ్యింది. ఈ క్రమంలో గోల్కొండ జగదాంబిక మహంకాళి, ఎల్లమ్మ తల్లికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బోనం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కవిత పేర్కొన్నారు.




## బీసీ రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలదే

- స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి
- బిజెపి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్

హైదరాబాద్,జూన్ 26(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీ లోపు జరపాలంటూ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో బీజేపీ కార్యాలయంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలు నిర్వహించడం, బీసీ రిజర్వేషన్లు పెంపుపై రాష్ట్ర ప్రభుత్వాలకే హక్కు ఉందని స్పష్టం చేశారు.

మిగతా 2 లో..






## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

**అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం**

న్యూఢిల్లీ,జూన్ 26(ప్రజాజ్యోతి): భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్–9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావరిటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం.

## ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

- జూరాల రోప్ తెగిపోవడమే నిదర్శనం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,జూన్ 26(ప్రజాజ్యోతి): ప్రాజెక్టుల నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రమాదంలో పడిందని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. జూరాల రోప్ 9వ నంబర్ గేట్ తెగిపోవడం ప్రభుత్వ నిర్లక్షానికి నిదర్శనం అని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయలేదని, మెయింటెనెన్స్ పనులు చేయించడంలో నిర్లప్తత స్పష్టంగా కనిపిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జూరాలకు వరద ఉధృతి దృష్ట్యా ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలని సూచించారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కెటిఆర్ కోరారు.



## నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ సాగర్ మాల

**కేంద్ర షిప్పింగ్ శాఖా మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రారంభం**

న్యూఢిల్లీ,జూన్ 26(ప్రజాజ్యోతి): భారతదేశపు మొట్టమొదటి నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ సాగర్ మాల ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ శాఖా మంత్రి సర్బానంద సోనోవాల్ గురువారం ప్రారంభించారు. ఇది సముద్ర

మిగతా 2 లో..

## నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం

- 29న బోర్డును ఆవిష్కరించనున్న హోంమంత్రి అమిత్ షా
- నిజామాబాద్ పర్యటనలో కిషన్ రెడ్డి వెల్లడి

నిజామాబాద్,జూన్26(ప్రజాజ్యోతి): నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తో సిఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అమిత్ షా రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపి ధర్మపురి అర్వింద్, స్థానిక నేతలతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

## ఆదివాసీల హక్కుల బాధ్యత మంత్రి సీతక్కదే

**అణచివేత నుంచి వారిని కాపాడాలి**
**మావోయిస్ట్ అధికార ప్రతినిధి జగన్ ప్రకటన**

ములుగు,జూన్ 26(ప్రజాజ్యోతి): ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ గురువారం ఒక లేఖలో పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో ఫారెస్టు అధికారులు, పోలీసులు

మిగతా 12 లో..





## తేజేశ్వర్ హత్యలో సంచలన విషయాలు

గద్వాల,జూన్26(ప్రజాజ్యోతి): భార్య కామదాహానికి బలైన తేజేశ్వర్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. తేజేశ్వర్ కదలికల కోసం బైకుకు జిపిఎస్ అమర్చినట్లుగా గుర్తించారు. వివాహేతర

మిగతా 2 లో..

# సంపాదకీయం

## స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల సమస్య !

స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు లైన్ క్లియర్ చేయడంతో పాటు, డెడ్‌లైన్ కూడా విధించింది. మరోవైపు 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ఎస్, బిజెపి డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేసి చరిత్ర సృష్టించామని, మోడీకి సవాల్ విసిరామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. స్థానిక ఎన్నికల్లో ఎలా అమలు చేస్తారన్నదానికి అసలు ప్రణాళిక ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కేంద్రం దీనికి ఆమోదం తెలిపితేనే ముందుకు సాగం సాధ్యం అవుతుంది. ఎన్నికలను 3 నెలల్‌ఓగా పూర్తి చేయాలని హైకోర్టు గడువు విధించడంతో బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర సర్కారు కసరత్తు చేయాల్సి ఉంది. ఎలా చేస్తే అడుగు ముందుకు పడుతుందో ఇప్పుడు సవాల్ కానుంది. కేంద్రాన్ని తిడుతూ పోతే సమస్య పరిష్కారం కాదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఉభయ సభల్లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పటికే పంపించింది. ప్రస్తుతం ఈ రెండు బిల్లులు అక్కడే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని ఆమోదింప చేయాలని ఢిల్లీలో ధర్నా కూడా నిర్వహించారు. కిషన్‌రెడ్డి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అయితే బిసి కులగణన అంతా తప్పుల తడకగా ఉందని బిజెపి వాదిస్తోంది. మరోవైపు కేంద్రం చేసే గణనకే చట్టబద్దత ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చి న హామీ మేరకు లేదా పదేపదే ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశాన్ని ఎలా అమలు చేస్తారన్నది చూడాలి. ప్రస్తుతం ఎస్సీలకు 18, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే మొత్తం రిజర్వేషన్లు 70 శాతం చేరే అవకాశం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించరాదని ఇప్పటికే సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేస్తే మొత్తం ఎన్నికల పక్రియ నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. అలాంటప్పుడు కేంద్రం అంగీకరించకుండా 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదు. అది కాకుంటే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కూడా సాధ్యం కావు. అందువల్ల పార్టీ పరంగా 42శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామనే ప్రకటన చేయడం మినహా మరోమార్గం లేదు. బిసి రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా తమిళనాడుకు కల్పించినట్లే తమకు రక్షణ కల్పించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కానీ కేంద్రం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతం మించరాదనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నది. దీంతో కోర్టు తీర్పులు, రాజ్యాంగ నిబంధనలులాంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్లాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును గత మార్చిలోనే అసెంబ్లీ అమోదించింది. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలో తీసుకునే నిర్ణయం కాకపోవడంతో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ప్రస్తుతం ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇప్పటివరకూ రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించి, ఆచితూచి అడుగేయాలని భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంపైనా ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది. అయితే రాజ్యాంగ పరంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తరవాతే రాష్ట్రపతి ఆఓదం తెలుపుతారు. కాబట్టి ఇలాంటి విషయాల్లో రాష్ట్రపతి కూడా న్యాయ సలహాకు పంపుతారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే జీవో ఇవ్వడం సాధ్యమువుతందా అన్న విషయం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇలా చేయడం వల్ల వచ్చే న్యాయపరమైన చిక్కులపైనా ప్రభుత్వం ఆరా తీస్తున్నది. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో అంటే ఈ మూడు నెలల్లో కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం రాకపోవచ్చు. అందువల్ల పార్టీపరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి.. ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం. మరోవైపు హైకోర్టు తీర్పు తరవాత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే హైకోర్టు తీర్పు తర్వాత సీఎస్ రామకృష్ణారావును పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులోని అంశాలను వివరించారు. రిజర్వేషన్లపై క్లారిటీ వస్తే.. వెంటనే ఎన్నికల పక్రియ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి సీఎస్ రామకృష్ణారావు వివరించినట్లు తెలిసింది. రిజర్వేషన్ల బిల్లుపై రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఆమోదం రాకుంటే తమిళనాడు తరహాలో సుప్రీంకోర్టు మెట్లెక్కాలని కొందరు సూచించినట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలో కులగణన, ఇక్కడి నుంచి వెళ్లిన రిజర్వేషన్ల బిల్లులపై కేంద్రం పెద్దగా స్పందించడం లేదు. సానుకూలతనూ వ్యక్తం చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే కేంద్రం జనగణనతోపాటు కుల గణన చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. సమగ్ర కులగణన సర్వే వివరాలు, అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లు ఆధారంగా నేరుగా బీసీలకు నేరుగా 42 శాతం రిజర్వేషన్లను ప్రకటిస్తే వచ్చే న్యాయపరమైన చిక్కుల నేపథ్యంలో.. ప్రభుత్వం ఏం చేస్తుందన్న చర్చ సాగుతోంది. ఓ రకంగా ఇది అంత సులవైన విషయం కాదు. ప్రభుత్వ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది.

## షాంఘై సదస్సులో రాజ్‌నాథ్ సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

నిరాకరించారు. దీంతో సంయుక్త ప్రకటనను రద్దు చేయాల్సి వచ్చింది. చైనాలోని క్వింగ్డావోలో షాంఘై సహకార సంస్థ సభ్య దేశాల రక్షణ మంత్రిత్వస్థాయి సదస్సు నిర్వహించారు. ఇందులో భారత్, చైనా, పాకిస్థాన్‌తో పాటు 10 సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం రూపొందించిన జాయింట్ డాక్యుమెంట్.. ఉగ్రవాదంపై భారత కఠిన వైఖరిని సుస్పష్టంగా ప్రతిబింబించలేకపోయింది. అంతేగాక, ఈ ఏడాది ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న పహల్గాం ఉగ్రదాడి ఘటనను అందులో ప్రస్తావించలేదు. అదే సమయంలో బలోచిస్థాన్ అంశాన్ని చేర్చి భారత్‌ను నిందించే ప్రయత్నం జరిగింది. దీంతో ఉగ్రవాదంపై భారత వైఖరిని నీరుగార్చేలా ఉన్న ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఉగ్రవాద అంశంపై సదస్సులో భిన్నాభిప్రాయాలు రావడంతో సమావేశం అనంతరం రక్షణ మంత్రుల సంయుక్త ప్రకటనను ఆర్గనైజేషన్ రద్దు చేసింది. పాకిస్థాన్ వల్లే ఈ జాయింట్ డాక్యుమెంట్ నుంచి పహల్గాం ప్రస్తావనను మినహాయించి ఉంటారనే సంకేతాలు కన్పిస్తున్నాయి. ఈ సదస్సుకు చైనా అధ్యక్షత వహిస్తోంది. అంతకుముందు ఈ సదస్సులో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు సీమాంతర ఉగ్రవాద విధానాన్ని సాధనంగా వాడుకుంటున్నాయని పరోక్షంగా దాయాదిని దుయ్యబట్టారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉగ్రవాదులను పెంచి పోషించే దేశాలు అందుకుతగ్గ పరిణామాలు ఎదుర్కోక తప్పవన్నారు.పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ రక్షణమంత్రులు ఎదురుపడటం ఇదే తొలిసారి. అయితే, ఈ సదస్సులో వీరిద్దరి మధ్య ఎలాంటి పలకరింపులు జరగలేదని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇక, 2020లో గల్వార్ ఘర్షణ తర్వాత నుంచి భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ ఆర్గనైజేషన్‌లో బెలారస్, చైనా, భారత్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిస్థాన్, పాకిస్థాన్, రష్యా, తజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి.

## బీసీ రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలదే

మొదటిపేజీ తరువాయి..

సందర్భాన్ని బట్టి 50 శాతం పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటి పెంపులో 50 శాతం సీలింగ్‌కు అడ్డు లేదన్నారు. ఆ క్రమంలో రాజ్యాంగపరమైన అవరోధాలు సైతం లేవని తెలిపారు. త్వరగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి.. ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు అన్ని పార్టీలు ఓకే చెప్పాయని గుర్తు చేశారు. ఈ అంశాన్ని కేంద్రంపైకి నెట్టాల్సిన అవసరం అయితే లేదన్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. సర్పంచ్‌లతోపాటు.. అన్ని ఎన్నికలకు ఇది అప్లై అవుతాయన్నారు. తెలంగాణ జాగృతి నేత, ఎమ్మెల్సీ కవిత ఇటీవల తనను కలిసి.. కొన్ని సలహాలు అడిగిందన్నారు. ఆ క్రమంలో తాను బీసీల కోసం కొట్లాడుతున్నానని చెప్పిందని ఆయన గుర్తు చేశారు.

## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

చేసింది. మొత్తంగా రూ.180.38 కోట్ల బిల్లులు విడుదల చేయడం ద్వారా దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊపిరి పీల్చుకునే అవకాశం లభించింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు కొనసాగుతుండగానే, ఉద్యోగుల ఆరోగ్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను ప్రాధాన్యతతో పరిష్కరించారు. 2023 మార్చి 4 నుండి 2025 జూన్ 20 వరకు పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను సమగ్రంగా పరిశీలించి ఈ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు, పింఛన్ హక్కుదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించాయి. ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్య ప్రతిబింబించిందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం మారిన సందర్భాల్లో ఈ విధంగా వెంటనే స్పందించిన ఉదాహరణలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సానుకూల చర్యలు కూడా ఆశించదగిన వాతావరణం ఏర్పడిందని ఉద్యోగులు, పింఛనర్లు తెలిపారు. బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులనూ క్లియర్ చేసినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ భారీఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులకూ ప్రాధాన్యత ఇస్తూ ఈ బకాయి నిధులు విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క సోదాహరణగా విపులీకరించారు. కాగా, పెండింగ్ బకాయిలు విడుదల చేయడంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు స్పందించారు. బోనాల వేళ శుభవార్త చెప్పారంటూ వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత

మొదటిపేజీ తరువాయి..

గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే పక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6? ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

## నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ సాగర్ మాల

మొదటిపేజీ తరువాయి..

రంగంలో భారతదేశపు మొట్టమొదటి నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ. గతంలో సాగరమాల డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్‌గా ఉన్న ఈ సంస్థ ఇప్పుడు అమృత్ కాల్ విజన్ 2047కి అనుగుణంగా ముందుకు సాగుతోంది. ఇది దేశ సముద్ర మౌలిక సదుపాయాల కల్పన, వాటి అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తోంది. ఇదో మినీ రత్న కంపెనీ. కేటగిరీ-ఎలో ఉన్న ఈ సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్‌ను జూన్ 19న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅధికారికంగా నాన్-బ్యాంకింగ్ ÷నాన్షియల్ కంపెనీగా గుర్తించింది. మన ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తోన్న సముద్ర రంగాన్ని బలోపేతం చేయడానికి ఈ సంస్థ ఎంతగానో దోహదపడుతుంది. ఈ సంస్థ మేరీ టైం రంగంలో ఆర్థిక సహకారాన్ని అందిస్తుంది. ఓడరేవులు, స్టార్టప్‌లు, ఇతర సంస్థలను శక్తివంతం చేసేందుకు కూడా ఈ సంస్థ ఆర్థిక సహకారం అందిస్తుంది. సముద్ర రంగంలో ఆర్థిక ఇబ్బందుల్ని తొలగించడంతో పాటు, ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి ÷ూఓఈఅఛ ఆర్థికంగా ఎంతో సపోర్ట్ ఇస్తుంది. ఈ కార్పొరేషన్ ద్వారా పోర్ట్ అథారిటీలు, షిప్పింగ్ కంపెనీలు, ఓ÷ూఓఇలు, స్టార్టప్‌లు, మేరీ టైం ఇన్స్టిట్యూషన్స్ వంటి విభిన్న శ్రేణి సంస్థలకు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక నిధులు సమకూరుస్తుంది.

## మరో మూడేళ్లు సిఎం రేవంత్ రెడ్డే

మొదటిపేజీ తరువాయి..

కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్దాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు.

## స్కూల్స్, కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత



మొదటిపేజీ తరువాయి..

యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందించేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని 'కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వందసార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చానని అన్నారు. యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. స్జబెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలన్నారు. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది' అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు' అని సీఎం అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ నటులు రామ్ చరణ్, విజయ దేవరకొండ , నిర్మాత దిల్ రాజ్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చేవెళ్ల బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు రకాల స్టాళ్లను పరిశీలించారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని ఎఫ్‌డీసీ చైర్మన్, సినీ నిర్మాత దిల్‌రాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్యే మలయాళ చిత్ర పరిశ్రమలో ఓ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధరణ అయితే, ఇండస్ట్రీ నుంచి బహిష్కరిస్తారు. అలాగే తెలంగాణ ఎఫ్‌డీసీ, తెలుగు చిత్ర పరిశ్రమ తరపున కోరుకునేది ఒక్కటే. అలాంటిది ఇక్కడ జరిగిందని తెలిస్తే, వారిని ఇండస్ట్రీలో అడుగు పెట్టకుండా నిషేధించాలి. అప్పుడే సమాజానికి సందేశం వెళ్తుంది. ఎఫ్‌డీసీ తరపున చిత్ర పరిశ్రమ పెద్దలతో మాట్లాడి తెలుగు సినిమాలోనూ పాటించేలా చేస్తాం. ఇది మన కర్తవ్యం. డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి మనమంతా ప్రతిజ్ఞ చేయాలి' అని దిల్‌రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'నేనో చిన్న ప్రపంచంలో బతుకుతా. బయట ఏం జరుగుతుందో పెద్దగా తెలియదు. నేను విశాఖ పోర్ట్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ గురించి బైట్ ఇవ్వమని ఓ పోలీస్ ఆఫీసర్ అడిగారు.

## తేజేశ్వర్ హత్యలో సంచలన విషయాలు

మొదటిపేజీ తరువాయి..

సంబంధానికి అడ్డొస్తున్నాడనే ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్‌ను ఆయన భార్య ఐశ్వర్య హత్య చేయించినట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం గద్వాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన కీలక విషయాలను ఆయన వెల్లడించారు. వివాహమైన నెలకే ప్రియుడు, బ్యాంక్ మేనేజర్ తిరుమల్‌రావుతో కలిసి ఐశ్వర్య కుట్ర చేసినట్లు తెలిపారు. సుపారీ గ్యాంగ్ సాయంతో భర్తను చంపించినట్లు వివరించారు. 'ఈనెల 17న తేజేశ్వర్ అదృశ్యమయ్యాడు. ఈనెల 21న గాలేరు- నగరి కాల్వలో ఆయన మృతదేహం లభ్యమైంది. గతేడాది డిసెంబర్‌లో ఐశ్వర్య-తేజేశ్వర్‌కు నిశ్చితార్థం జరిగింది. అప్పటి నుంచే తేజేశ్వర్‌ను హతమార్చేందుకు తిరుమల్‌రావు, ఐశ్వర్య కుట్ర చేశారు. ఈ హత్యకు తిరుమల్‌రావు సుపారీ ఇచ్చారు. బ్యాంకులో రుణం కోసం తన వద్దకు వచ్చిన నగేశ్‌తో ఒప్పందం చేసుకున్నాడు. తేజేశ్వర్ కదలికలు తెలుసుకునేందుకు అతడి బైక్‌కు జీపీఎస్ అమర్చారు. పొలం గురించి మాట్లాడదామని నిందితులు తేజేశ్వర్‌ను కారులో తీసుకెళ్లి వేటకొడవళ్లతో హతమార్చారు.



# ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు కృషి చేయాలి

## మంత్రి జూపల్లి కృష్ణారావు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 26, (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ సమర్థంగా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర గనుల, కార్మిక, ఉపాధి, పరిశ్రమల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పేదల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పారదర్శకంగా అమలు చేయాలనీ ఆదేశించారు. ఆయా శాఖల్లో సిబ్బంది కొరత ఉన్నచోట తాత్కాలిక భర్తీకి కలెక్టర్లు చర్యలు తీసుకోవచ్చని సూచించారు. భూభారతి చట్టం అమలుతో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇప్పటికే రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించినట్టు చెప్పారు. పాత ధరణి చట్టంతో భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులంతా కృషి చేయాలని సూచించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, అటవీ, రహదారులు తదితర శాఖల పనితీరును మంత్రులు సమీక్షించారు. ఆయా జిల్లాల కలెక్టర్ల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో వేగంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఆరు హామీల అమలు వివరాలను కలెక్టర్ వెల్లడించారు. నిర్మల్ జిల్లాలో మొత్తం 1.83 లక్షల మంది రైతులకు రూ.268.75 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. రూ.2 లక్షల వరకు రైతు రుణాలు ఒకేసారి మాఫీ చేయడంతో నిర్మల్ జిల్లాలో 71,565 మంది రైతుల రుణంగా రూ.658.61 కోట్లు మాఫీ జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్ టి సి బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా ఇప్పటివరకు జిల్లాలో 1.54 కోటి మహిళలు ప్రయాణించగా, వీటికి రూ.63.45 కోట్లు మహిళలకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. అలాగే గ్యాస్ సిలిండర్‌ను రూ.500కి అందిస్తూ 1.14 లక్షల మందికి లబ్ధి చేకూరిందని వివరించారు. పేదలకు మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీలో సహాయ పరిమితిని 5లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడం తో నిర్మల్ జిల్లాలో 7523 మందికి రూ.16.85 కోట్లు విలువైన వైద్య సేవలు అందాయన్నారు. గృహజ్యోతి పథకం కింద ఇంటికి ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ అందిస్తూ 1.02 లక్షల కుటుంబాలకు జీరో బిల్లులు జారీ చేయడంతో రూ.38.62 కోట్లు సబ్సిడీగా అందించడం జరిగిందన్నారు. నిర్మల్ జిల్లా అభివృద్ధి మార్గంలో నిరంతరంగా ముందుకు సాగుతోందని, ప్రతి ఒక్క పథకం నిరుపేద వర్గాలకు సమర్థంగా చేరాలనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు సమీక్షకు హాజరైన మంత్రులకు జిల్లా కలెక్టర్ పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సమావేశానికి పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఎమ్మెల్సీలు దండే విఠల్, శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, వినోద్, పాయల్ శంకర్, కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, వెంకటేష్ దోత్రే, కుమార్ దీపక్, ఎస్పీలు జానకి షర్మిల, అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ మేస్త్రీలకు శిక్షణ

## - ఎంపీ ఓ చిక్యాల రత్నాకర్ రావు



**ఖానాపూర్ జూన్ 26 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పారదర్శకంగా నిర్మించాలని తలంపుతో ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ చిక్యాల రత్నాకర్ రావు ఆధ్వర్యంలో నిర్మాణం మేస్త్రీలకు శిక్షణ తరగతులు నిర్వహించారు ఇందులో గృహ నిర్మాణ శాఖకు చెందిన సహాయక ఇంజనీర్లతో అవగాహన కల్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండలాలకు చెందిన మేస్త్రీలకు ఖానాపూర్ గృహ నిర్మాణ శాఖ సహాయక ఇంజనీర్ ఖయ్యూంతోపాటు మామడ, లక్ష్మణ్ చాందా, పెంబి కడెం హౌసింగ్ ఏఈ లు ట్రైనింగ్ లో పాల్గొని మేస్త్రీలకు దిశ దశ సూచించారు 400 స్క్వేర్ యార్డ్స్ కు తక్కువ కాకుండా 600స్క్వేర్ యార్డ్స్ కు ఎక్కువ కాకుండా గృహాలు నాణ్యతగా నిర్మించాలని తెలిపారు లబ్ధిదారులకు ఇబ్బందులు కలక్కుండా సమన్వయంతో మేస్త్రీలు మెలగాలని మండల పంచాయతీ అధికారి చిక్యాల రత్నాకర్ రావు మేస్త్రీలను ఆదేశించారు.

# భూభారతి దరఖాస్తు స్వీకరణ గడువు పెంచాలి

## - జాతీయ మానవ హక్కుల కమిటి - జిల్లా అధ్యక్షులు ఏంఏ వకిల్

**ఖానాపూర్ జూన్ 26 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి ఈనెల 3 తేదీ నుండి 20 వరకు దరఖాస్తులు తీసుకోను టకై గడవిచ్చారని దీన్ని మరిన్ని రోజులు పెంచాలని జాతీయ మానవ హక్కుల నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎంఏ వకిల్ ఒక ప్రకటనలతో కోరారు ఇచ్చిన గడువులో రైతులు వ్యవసాయ పనుల్లో నిమ్మిగ్నమై ఉండడంవల్ల రైతులకు సరైన అవగాహనలేక భూ భారతిలో దరఖాస్తు చేసుకోలేకపోయ రని వకీల్ అన్నారు. ప్రస్తుతం ఈ గడువును ఈ నెల చివరి 30వరకు పొడిగించి తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు తీసుకుని రైతులకు రసీదులు ఇవ్వాలని, తహసీల్దార్లను జిల్లా కలెక్టర్ ఆదేశించాలని ప్రకటనలో ఎంఏవకిల్ కోరారు.

# పీజీ లా సెట్ 2025 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన సహస్రచందన



**లక్ష్మణ చాంద, జూన్ 26, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విడుదల చేసిన పీజీ లా సెట్ 2025 ఫలితాలలో లక్ష్మణచాంద మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన సహస్ర చందన రాష్ట్రస్థాయిలో 190 వ ర్యాంకు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది.ప్రభుత్వ అధ్యాపకుడు ప్రసాద్, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మంజుల దంపతుల కుమార్తె అయిన సహస్ర చందన హైదరాబాద్ లోని ప్రఖ్యాత అంబేడ్కర్ లా కళాశాలలో లా గ్రాడ్యుయేషన్ ఫైనల్ ఇయర్ చదువుతుంది. మంచి ర్యాంక్ సాదించిన సహస్ర చందన గురువారం రోజున విలేకరుల తో మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ లాలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి జూనియర్ సివిల్ జడ్జ్ అవ్వడమే తన లక్ష్యమని అన్నారు. తమ బిడ్డ రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకు సాధించడం సంతోషంగా భూ ఉందని తల్లిదండ్రులు అనందం వ్యక్తం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సహస్ర చందనను స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు అభినందించారు.

# జులై 13వ తేదీన మహంకాళి బోనాల జాతర



**కాగజ్ నగర్ రూరల్ జూన్26 (ప్రజాజ్యోతి) :** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో జులై 13వ తేదీన మహంకాళి బోనాల జాతర నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు మహంకాళి బోనాల కమిటీ అధ్యక్షుడు తుమ్మ రమేష్ ప్రకటనలో తెలిపారు. అనంతరం కార్యక్రమ వివరాలు తెలుపుతు మధ్యాహ్నం 1:30 లకు కాగజ్ నగర్ లోని లారీ చౌరస్తా (శివాజీ చౌరస్త) నుండి మహంకాళి దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహిస్తు శోభాయాత్రలో తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి మరియు ఆపరేషన్ సిందూరు సంబంధించిన ఫోటో ప్రదర్శనలు కూడ ఏర్పాట్లు చేస్తున్నాము అని అన్నారు. ఈ యొక్క మహోన్నతమైన శోభాయాత్రలో భక్తులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చత్రపతి సాహూ మహారాజ్ తోనే అంబేద్కర్ ఉన్నత చదువులు

## - భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్



**వాంకిడి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండలం చత్రపతి సాహు మహారాజ్ ప్రోత్సాహంతోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశాల్లో ఉన్నత చదువులు చదివా గలగారని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. అసమానత, అస్పృశ్యత రాజ్యం ఏలుతున్న రోజుల్లోనే అతని రాజ్యమైన కొల్లాపూర్ సంస్థానంలో కులంకు సంబంధం లేకుండా మొట్టమొదటిసారి నిమ్న కులాలకు రిజర్వేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసిన గొప్పచత్రపతి సాహు మహారాజని ఆయన అన్నారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన రాజశి ఛత్రపతి సాహు మహారాజ్ 151 జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత రాచరిక రాష్ట్రమైన కొలాపూర్ మొదటి మహారాజుగా వెలగొందిన సాహు మహారాజ్ గొప్ప ప్రజాస్వామ్య వాదిగా, సంఘ సంస్కర్తగా మన్ననలు పొందిన యాదవ రాజు. నిమ్న కులం, మతం సంబంధం లేకుండా తన రాజ్యంలో రిజర్వేషన్లను ఏర్పాటు చేసి అణగారిన ప్రజలకు విద్యా అందించాడని ఆయన అన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యకు సంపూర్ణ సహకారం అందించి ప్రోత్సహించారని, విదేశాల నుండి తిరిగి వచ్చిన తర్వాత తన సంస్థలోనే అంబేద్కర్ నియమించి ఇద్దరు కలిసి అంటరానితనం రూపుమాపడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. సాహు మహారాజ్ విప్లవాత్మకమైన ఆలోచనలు విధానం నిమ్న జాతులకు ఎంతగానో ఉపయోగం పడ్డాయని, 1917 నుండి1921 సంవత్సరాల మధ్య అంబేద్కర్ తో కలిసి నిరుపేదలకై అనేక కార్యక్రమాలను నిర్వహించారని, అనంతరం1922 సంవత్సరంలో సాగు మహారాజ్ వీరమరణం పొందాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల భారతీయ బౌద్ధమహా సభ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జై రామ్ ఉప్రే, సమతా సైనిక దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, అంబేద్కర్ యువజన సంఘం ఉప అధ్యక్షులు దుర్గం సునీల్, శ్యామ్ రావు దొండుజి దుర్గే,బౌద్ధ సమాజ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, నాయకులు, ఒంద్రే గోపీనాథ్,విలాస్ ,దుర్గం హంసరాజ్, శ్యామ్ రావు దోలుజి దుర్గే, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోషన్, బౌద్ధ దుర్గం పెంటు,ఉపాసకులు పాండుజి జాదే, ప్రతాప్, అరుణ్, రాజేంద్రప్రసాద్, నాగ సేన్, ఇంద్రజిత్, రమేష్, దుర్గం మనోజ్, దుర్గం చింటూ, తదితరులు పాల్గొన్నారు.



# మతిస్థిమితం లేని మహిళకు విముక్తి కలిగించిన ఐసిడిఎస్ సఖి కేంద్రాలు



**ఖానాపూర్ జూన్ 26( ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో మతిస్థిమితం లేకుండా సంచరిస్తున్న మహిళకు ఖానాపూర్ ఐసిడిఎస్ ఆధ్వర్యం లో నిర్మల్ జిల్లాకు చెందిన సఖి కేంద్ర నిర్వాహకులు గురువారం ఖానాపూర్ విచ్చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రాహుల్ గైక్వాడ్ మహిళకు సంబంధించిన వివరాలను తెలుపుతూ శాఖ ఆధ్వర్యంలో సహకారం తెలిపారు బుధవారం ఖానాపూర్ పట్టణంలో బట్టలు లేకుండా తిరుగుతున్న ఈ మతిస్థిమితం లేని మహిళను స్థానిక అంగన్వాడీలు వరలక్ష్మి చందు రాణి లు ఇద్దరు కొత్త బట్టలు ఇచ్చి అక్కున చేర్చుకున్న విషయాన్ని ప్రజా జ్యోతి పత్రికలో ప్రకటించగా గురువారం స్పందించిన ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీలత శ్యామల రజిని నిర్మల్ జిల్లాసఖి కేంద్ర అడ్మినిస్ట్రేషన్ అధికారి శ్వేతారాణి సవిత పారామెడికల్ ప్రవీణ్ గంగమణి సాయినాథులు ఖానాపూర్ పట్టణం చేరుకొని అంగన్వాడీల సహకారంతో ఆ మహిళను పోలీస్ స్టేషన్కు రప్పించి పూర్తిస్థాయి విచారణలు జరిపి సఖి కేంద్రానికి తీసుకెళ్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు పోలీసు శాఖ పరంగా హైదరాబాదులోని పిచ్చాసుపత్రి ఎర్రగడ్డకు తరలించేందుకు పూర్తి వివరాలు జరిగేంతవరకు సఖి కేంద్రంలో వైద్య పరీక్షలు జరిపించి అప్పగిస్తామని తెలిపారు ఈ మహిళకు సహాయ సహకారాలు అందించిన స్థానిక అంగన్వాడి టీచర్లు వరలక్ష్మి చందు రాణి చంద్రకళ సరళలు పాల్గొన్నారు

# రిలే నిరాహార దీక్షల అనుమతికై దరఖాస్తు చేసిన జేఏసీ కమిటీ




**ఖానాపూర్ జూన్ 26 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ ప్రాంతంలో నెలకొన్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ సమస్య సాధనకై రిలే నిరాహార దీక్షలకు అనుమతించాలని నిర్మల్ ఎస్ పి ఎస్ పి లకు గురువారం జయంత్యాక్షన్ కమిటీ దరఖాస్తు చేసుకుంది ఈ కార్యక్రమంలో జేఏసీ గౌరవాధ్యక్షులు సాగి లక్ష్మణ్ రావు కన్వీనర్ నందిరామయ్య ప్రధాన కార్యదర్శి కాశి వేణి ప్రణయ్ కుమార్ తో పాటు తోట సుమిత్ గౌరీకర్ రాజు రాపల్లి రవీందర్లు పాల్గొన్నారు.

# మిషన్ గాంజా గస్తీ కార్యక్రమాన్ని పక్కగా అమలు చేస్తాం

## ఎస్పీ డా.జి.జానకి షర్మిల






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 26, (ప్రజాజ్యోతి) :** మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా ఎస్పీ డాజి.జానకి షర్మిల ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకై పౌరులు, యువత కృషి చేయాలనీ జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

భావితరాలకు మంచి సమాజాన్ని అందించాలన్న సదుద్దేశ్యంతో జిల్లాలో గతవారం రోజులుగా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, వాటి వల్ల కలిగే నష్టాల గురించి జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో మరియు కళా శాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు.

యువత మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే నష్టాలను గుర్తెరగాలని, మత్తులో జీవితాలకు చిత్తవుతాయని గుర్తించాలని అన్నారు. డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత ముఖ్యంగా విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా మారాలి అని,బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులతో కలిసి మానవ హారం కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాలో ఎవరైన గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాలను వినియోగించిన అక్రమ రవాణా చేసినట్లు తెలిసిన వాటిని ఉక్కు పాదంతో అణచి వేస్తామన్నారు. మిషన్ గాంజా గస్తీ కార్యక్రమాన్ని అమలు చేయడం వల్ల జిల్లాలో ఇది వరకు తో పోలిస్తే చాలా గంజాయి కేసులు చాలా తగ్గు ముఖం పట్టాయని తెలిపారు. ఒకవేళ మాదక ద్రవ్యాలకు సంబంధించి ఏవైనా అనుమానా స్పద కార్యక్రమాలను గమనించినపుడువెంటనే 87126595 99 నంబరుకు సమాచారం ఇవ్వాలనీ విజ్ఞప్తి చేశారు. సమా చారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని ఎస్పీ జానకీ షర్మిల తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# లోతట్టు పంచాయతీ గ్రామాల్లో రికార్డులు పారిశుద్ధ పనులు పరిశీలించిన మండల పంచాయతీ అధికారి చిక్యాల రత్నాకర్ రావు




**ఖానాపూర్ జూన్ 26 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని లోతట్టు గ్రామపంచాయతీ లైన రాజుర చందు నాయక్ తండ సింగాపూర్ గ్రామాలను గురువారం మండల పంచాయతీ అధికారి చిక్యాల రత్నాకర్ రావు పర్యటించారు పంచాయతీలలోని రికార్డులను పరిశీలించి గ్రామాల్లో పారిశద్ధ పనులను నిర్వహించాలని ఆయా పంచాయతీ కార్యదర్శులతో పాటు సిబ్బందిని ఆదేశించారు వర్షాకాలం వల్ల గ్రామాల్లో తండాల్లో వర్షపు నీరు చేరుకుని నిలువ కాగా మురికి ఏర్పడి దోమలు సంచరించడం వల్ల ప్రజా ఆరోగ్యాలకు ముప్పు వాటిల్లుతుందని దోమల మంత్రి పిచికారి చేసుకోవాలని తెలిపారు ఈ మేరకు ఆయా గ్రామాల్లో గల మురికి కాలువలు రోడ్లు పల్లె ప్రగతి పార్కులు వైకుంఠధామాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అన్నారు ముందస్తు చర్యగా గ్రామాల్లో గల ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి ఎలాంటి వ్యాధులు సోకినట్లు అనుమానం కలిగిన ప్రాథమికవైద్య సేవలు వినియోగించుకోవాలని రత్నాకర్ రావు కోరారు అనంతరం ప్రభుత్వ హైస్కూల్లో మొక్కలు నాటారు.


# జాగ్రత్త నోటీసు

**KT&G కార్పొరేషన్ ఉత్పత్తుల యొక్క నకిలీల పట్ల జాగ్రత్త**

సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా కొరియన్ కంపెనీ అయిన KT & G కార్పొరేషన్, చిరునామా 71, బియోట్కోట్-గిల్ డేడియోక్-గు, డేజియోన్ కలిగి ఇంటర్ ఏలియా,

KT&G KT&G, ESSE, మరియు .

అనే మార్కుల క్రింద ఉత్పత్తులను తయారు చేసి పంపిణీ చేస్తుంది.

పైన పేర్కొన్న మార్కులు KT&G కార్పొరేషన్ పేరుతో నమోదు చేయబడ్డాయి. ESSE తయారీదారు అయిన KT&G 2024 నాటికి 148 దేశాలలో 870 బ్రాండ్లను విక్రయించే గ్లోబల్ కంపెనీ.

ఇటీవల, KT&G ఇండియా/ KT&G పంజాబ్/ KT&G అంబాలా వంటి మూడవ పక్షాలు KT&G కార్పొరేషన్ యొక్క పైన పేర్కొన్న మార్కుల కింద నకిలీ ఉత్పత్తులను తయారు చేస్తున్నాయని KT&G కార్పొరేషన్ దృష్టికి వచ్చింది. అటువంటి నకిలీ కార్యకలాపాలను అరికట్టడానికి, KT&G కార్పొరేషన్ భారతదేశం అంతటా స్థానిక తయారీదారులు మరియు పంపిణీదారులపై చట్టపరమైన చర్యను ప్రారంభించింది. ఈ విషయంలో, KT&G కార్పొరేషన్‌కు KT&G ఇండియా/ KT&G పంజాబ్/ KT&G అంబాలాతో ఏ విధంగానూ సంబంధం లేదని స్పష్టం చేయబడింది.

నకిలీ సిగరెట్ తయారీ మరియు పంపిణీ పెరుగుతోంది, ఇది జాతీయ ఆర్థిక వ్యవస్థను అలాగే స్థానిక సమాజాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఈ సమస్యను మార్కెట్‌లో పరిష్కరించాల్సిన అత్యవసర విషయంగా మారడంతో, KT&G అలాగే ఇతర ప్రపంచ పొగాకు కంపెనీలు ప్రధాన నగరాల చుట్టూ కేంద్రీకృతమై తమ నకిలీ ఉత్పత్తి ప్రతిస్పందనలను బలోపేతం చేస్తున్నాయి.

చట్టపరమైన చర్యలతో పాటు, KT&G 2025 జూన్ నెలలో భారతదేశంలో తన బ్రాండ్‌లను అధికారికంగా ప్రారంభించాలని యోచిస్తోంది. అమ్మకాల పాయింట్లు, అధికారిక దిగుమతులు మరియు అధికారిక ఉత్పత్తులకు సంబంధించిన ఇతర సమస్యల గురించి విచారణలను భారతదేశంలోని KT&G యొక్క అధికారిక పంపిణీదారు కేదారాకు పంపవచ్చు. (ఇ-మెయిల్: goutam.mootha@kedaratrading.com)

KT&G కార్పొరేషన్ యొక్క నకిలీ ఉత్పత్తులకు సంబంధించి, KT&G కార్పొరేషన్ యొక్క ట్రేడ్‌మార్క్‌ల క్రింద తగిన అనుమతులు లేకుండా ఉత్పత్తులను ఉపయోగించిన/తయారీ చేస్తున్న/అమ్ముతున్న ఏదైనా సంస్థ/వ్యక్తి గురించి ఎవరైనా తెలుసుకుంటే, అటువంటి నకిలీ కార్యకలాపాలను క్రింద పేర్కొన్న ఇ-మెయిల్ చిరునామాకు, నకిలీ ఉత్పత్తి చిత్రం, వినియోగదారు/తయారీదారు/విక్రేత పేరు మరియు చిరునామాతో సహా నివేదించమని అభ్యర్థించబడింది:

KT&G కార్పొరేషన్
అఖిలేష్ కుమార్ రాయ్ ద్వారా
AZB & పార్ట్‌నర్స్, అడ్వకేట్స్ & సొలిసిటర్లు
ప్లాట్ నం. A-8, సెక్టార్-4, నోయిడా 201301, ఉత్తర్‌ప్రదేశ్
e-mail: akhileshkumar.rai@azbpartners.com

# జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు
- మండల కేంద్రంలో ఘనంగా రిజర్వేషన్స్ దినోత్సవం.
- చత్రపతి సాహు మహారాజుకు నివాళి అర్పించిన బీఎస్పీ నాయకులు



**ఇటిక్యాల జూన్26బీ(ప్రజాజ్యోతి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. ఇటిక్యాల మండల కేంద్రంలోని అంబెద్కర్గ చౌరస్తాలో గురువారం రిజర్వేషన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ 151వ జయంతి సందర్బంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము జనాభా లెక్కలను చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కల్పించాలన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేపట్టిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ లను విడుదల చేయాలన్నారు రిజర్వేషన్లను పెంచకుండా కాలయాపన చేయడం తగదని అన్నారు%జుబొ% రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిన కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ బీసీలకు ఎందుకు రిజర్వేషన్లను పెంచడం లేదన్నారు భారత రాజ్యాంగంలో ప్రవేశపెట్టిన రిజర్వేషన్లను పరోక్షంగా కేంద్ర ప్రభుత్వము రద్దు చేయాలని కుట్రలు పడుతుందన్నారు దేశంలోని బహుజన సమాజం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కుట్రలను ఎప్పటికప్పుడు పసిగడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, జమ్మన్న ,యోబు , దానం, జేమ్స్, జానయ్య, ఆనందము, అబ్రహాము, రాజు, ప్రవీణ్, రామకృష్ణ ,సూరి, కోళ్ల శంకర్, జీవరత్నము తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెను జయప్రదం చేయాలి

**నోటీసు ఇచ్చిన కార్మికులు..**



**దేవరకద్ర జూన్ 26 ప్రజా జ్యోతి** వచ్చేనెల 9న జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని కోరుతూ గురువారము సీసీకుంట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నందు ఏపీవో నవీన్ కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. జులై 9న దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి ఎఫ్ ఏ లు ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి పనులు లేకుండ చేస్తుందని చేసిన పనులకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా కూలీలకు వెంటనే వేతనాలు ఇవ్వాలని రోజు కూలి 600/ఇవ్వాలని ఎఫ్ ఏ లకు వేతనాలు పెంచి వారి సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి. వేణుగోపాల్ ఉపాధి కూలీలు దేవన్న మాసన్న గొల్ల వెంకటేష్ పాల్గొన్నారు.

# దేవరకద్ర మున్సిపల్ కమిషనర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన నరేష్ బాబు





**దేవరకద్ర జూన్ 26 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపల్ కార్యాలయానికి కొత్త మున్సిపల్ కమిషనర్ గా నరేష్ బాబు గురువారము పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఇన్చార్జి కమిషనర్ గా పనిచేసిన లక్ష్మారెడ్డి జడ్చర్ల మున్సిపాలిటీకి బదిలీ అయినట్లు అధికారులు చెప్పారు. ఆయన స్థానంలో కొత్త మున్సిపల్ కమిషనర్ గా నాగర్ కర్నూల్ మున్సిపల్ గ్రేట్ 2 అధికారైన నరేష్ బాబును ప్రభుత్వము దేవరకద్ర మున్సిపల్ కమిషనర్ గా నియమించడం జరిగింది. నూతన కమిషనర్ కు సీత నాయక్, సిబ్బంది రాము రాజు భాను సురేష్ యాదయ్య తదితరులు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకద్ర మున్సిపల్ అభివృద్ధి కోసం తాను అన్ని విధాల కృషి చేస్తానని అందుకోసం రాజకీయ నాయకులు అధికారులు ప్రతి ఒక్కరు కూడా తనకు సహకరించాలని ఆయన కోరారు. కొత్తగా ఏర్పాటు అయిన దేవరకద్ర మున్సిపాలిటీకి మున్సిపల్ కమిషనర్ గా రావడం తన అదృష్టం అని ఆయన అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన

# వారు నెల రోజుల్లోపు ప్రారంభించాలి

- ఏడాది లోపు పూర్తి చేసుకొని స్వంత ఇంటి కలను సాకారం చేసుకోవాల జిల్లా కలెక్టర్ బియం సంతోష్





**మల్దకల్ (ప్రజా జ్యోతి) జూన్ 26:** మల్దకల్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉత్తర్వులు పంపిణీ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యుడు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో పాల్గొని,లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా నుంచి వచ్చిన1.5 లక్షల దరఖాస్తుల్లో,ప్రతి దానిని నిర్దిష్టంగా వెరిఫై చేసి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరయ్యాయని, గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయివరకు పూర్తిగా వెరిఫికేషన్ చేసి, ఇల్లు లేని పేద కుటుంబాలను గుర్తించి, అర్హులైన వారికి గురువారం మల్దకల్ మండలంలో 480 మంజూరు పత్రాలు అందజేయడమైందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు విడతలవారీగా నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేయనుందని,ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా స్టేజ్ వారిగా నిధులు అందుతాయని తెలిపారు.తక్కువ ఖర్చుతో నిర్మాణ విధానంపై పూర్తి అవగాహనను హౌసింగ్ అధికారులు అందించనున్నారని,డబ్బులు ఎవరికీ ఇవ్వనవసరం లేదని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తక్షణమే ప్రారంభించి ఒక సంవత్సరంలోపు పూర్తి చేసుకోవాలని అన్నారు. రైతుల పంటల కోసం అవసరమైన విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.జిల్లా రైతు భరోసా కేంద్రానికి రూ.250 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలనుసద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల్ జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం ప్రత్యేక కృషి చేస్తున్నామని,ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.గతంలో సాగునీరు, త్రాగునీరు లేక కష్టాలు పడిన ప్రజలు,ఇప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గద్వాల్ నియోజకవర్గానికి మంజూరు చేసిన 3500 ఇందిరమ్మ ఇళ్లలో 480 ఇళ్లు మల్దకల్ మండలానికే కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో అధికారులు నిబద్ధతతో పనిచేస్తుండటంతో లబ్ధిదారులు తక్షణమే ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరారు.ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమవుతున్నాయని, అధికారులే ప్రత్యక్షంగా వచ్చి సూచనలు అందిస్తరాని తెలిపారు.ప్రతి పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి,స్పెషల్ ఆఫీసర్ సంగీత లక్ష్మి,స్థానిక ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మత్తుతో జీవితాలు చిత్తు - యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత - ఎమ్మెల్యే జిఎంఆర్










**దేవరకద్ర జూన్ 26 ప్రజా జ్యోతి** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బంగారు బాటలు వేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారము మండల కేంద్రంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొ ని మార్కెట్ యార్డ్ నుండి బాలుర పాఠశాల వరకు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం (సే, నో, టు డ్రగ్స్) అనే అంశంపై విద్యార్థులతో నిర్వహించిన అవగాహన ర్యాలీ లో పోలీస్ అధికారులు, వివిధ విభాగాల అధికారులతో కలసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా.. జీవితంలో ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని, చదువుపై దృష్టి పెట్టి, లక్ష్యాన్ని చేరుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుని , జీవితంలో పైకి రావాలని ఆయన కోరారు. ఒక్క రోజు ర్యాలీ నిర్వహించి, మరిచి పోకుండా మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు, డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన అన్నారు. చదువుకునే వయసులో యువత, చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రమశిక్షణతో, మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆయన కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పోలీస్ విభాగం కృతనిశ్చయంతో పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పూర్తిగా నాశనం చేస్తాయని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాల వినయోగం సమాజాన్ని మానసికంగా, ఆర్థికంగా నాశనం చేస్తుందని, మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం అందరూ కృషి చేద్దామని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలయ్య, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు హనుమంత రెడ్డి, పట్టణఅధ్యక్షులు సయ్యద్ ఫారక్ అలీ, జమీల్, గోవర్ధన్ రెడ్డి అంజన్ కుమార్ రెడ్డి రాంపండు బాలస్వామి విక్రమ్ రెడ్డి గోపాల్ శ్రీనివాస్ రెడ్డి చంద్రమౌళి తహసిల్దార్ కృష్ణయ్య వైద్యాధికారి శరత్ చంద్ర సీఐ రామకృష్ణ ఎస్సై నాగన్న ఎంఈఓ బలరాం పోలీస్ సిబ్బంది వారు పార్టీ కార్యకర్తలు అధికారులు అనధికారులు వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ప్రతిఒక్కరూ స్థిరపడాలి

- ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాసరెడ్డి









**మహబూబ్ నగర్ బ్యూరో ( ప్రజా జ్యోతి)జూన్ 26.** వచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని జీవితంలో స్థిరపడాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో గురువారం నాడు నిర్వహించిన అప్రెంటీస్‌షిప్ జాబ్ మేలా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ కంపెనీలే కాకుండా మల్టీనేషనల్ కంపెనీల ప్రతినిధులు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లా కంపెనీ ప్రతినిధులు నిర్వహించే ఇంటర్వ్యూ లలో విజయం సాధించాలని ఆయన అన్నారు అంతకుముందు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన మహబూబ్ నగర్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు పవన్. పావని లను ఆయన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్. రాష్ట్ర పరిశీలకులు నందూరి శ్రీనివాస్.ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర. ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ భగవాణి నర్సింహులు. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై నవీద్





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 26 (ప్రజా జ్యోతి):** మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణా మండలం ముడుమాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కృష్ణా ఎస్ఐ ఎస్ఏం నవీద్ విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మొక్కలు నాటడం వల్ల మనకు ఆక్సిజన్ ఇస్తాయని అందువల్ల మన సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తోడ్పడుతుందని మత్తు పదార్థాల బారిన పడితే మన భవిష్యత్తు నాశనం అవుతుందని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచనలు చేశారు. మత్తు పదార్థాల బారిన పడడం వల్ల అనారోగ్యానికి గురవ్వడమే కాకుండా అది ఒక వ్యసనంగా మారి నేర ప్రవృత్తికి దారితీస్తాయని తెలిపారు. విద్యార్థులు తమ చదువుపై దృష్టి సారించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. అలాగే విద్యార్థులు యువకులు తమ చుట్టుపక్కల ఉన్న వారూ ఎవరైనా మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ వంటివి సేవిస్తున్నట్టు తెలిస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్య అధికారి నిజముద్దీన్,ఇంచార్జ్ హెడ్ మాస్టర్ కూర్మయా, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, కృష్ణ పోలీసులు బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు

- ప్రభుత్వ బడి అమ్మ ఒడి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 26:** అలంపూర్ నియోజకవర్గ ఆలంపూర్ మండలం లోని సింగవరం1 స్కూల్లో పిల్లలు తక్కువ ఉండటం వలన మండల ఎంఈఓ అశోక్ కుమార్ ఉదయం 7 గంటల 30 నిమిషాల సమయంలో వారి గ్రామంలో పర్యటించి వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లి దండ్రులతో ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య అదించడం జరుగుతుందని తెలిపారు.మా పిల్లలను మీ స్కూల్ కి పంపిస్తాము అని తల్లిదండ్రులు హామీ ఇచ్చారు,గ్రామసభ సింగవరం1లో ఉదయం 8 గంటలకు గ్రామ సభ నిర్వహించడం జరిగినది ఈ గ్రామసభలో మీ గ్రామంలోని పిల్లలను పాఠశాలలో చేర్పించాలని తెలియజేయడం జరిగింది గ్రామ ప్రజలు మా ఊరులోని పాఠశాలకు పిల్లలను పంపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ ఆర్,అశోక్ కుమార్ జిహెచ్ఎం శ్రీనివాసులు,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి. రమేష్,టీచర్ శివ శంకర చారి,సిఆర్ పి పెద్ద ఈదన్న,మరియు పంచాయతీ సెక్రటరీ హసీనా బేగం, ఉప సర్పంచ్ మద్దిలేటి, నాగభూషణం, ఈశ్వర్, నరేష్, బాలచంద్రుడు, ఆశ వర్కర్, అంగన్వాడీ ఆయా గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరు బాధ్యత

- యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలి
- విద్యా సంస్థలలో డ్రగ్స్ నిరోధక చర్యలను బలోపేతం చేయాలి
- మత్తు పదార్థాలు జీవన నాశనానికి దారితీస్తాయి
- విద్యార్థులు మానసిక,శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్
- డ్రగ్స్‌తో జీవితాలు నాశనమవుతాయి
- జిల్లా ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్ వైభవ్
- డ్రగ్స్ నిర్మూలనలో యువత ముందుండాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్







**నాగర్ కర్నూల్ : జూన్ 26 ప్రజా జ్యోతి** జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మరియు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడా ప్రాంగణం నుండి జిల్లా ఆసుపత్రి,అంబేద్కర్ కూడలి వరకు భారి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ.డి.రమాకాంత్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి నసీం సుల్తానా, ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్ వైభవ్, కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా జిల్లా న్యాయమూర్తి డి.రమాకాంత్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధికంగా యువత భారత దేశంలోనే ఉన్నారని యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడితే దేశం నాశనం అవుతుందని, మాదకద్రవ్యాలు గ్రామస్థాయి వరకు వచ్చాయని, సమాజానికి చీడపురుగులా మారక ద్రవ్యాల వ్యవస్థ మారిందని, మాదకద్రవ్యాలను రూపుమాపేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ముఖ్యంగా కళాశాలలు,పాఠశాలల్లో చదివే విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి అలవాట్లను నేర్చుకోవాలన్నారు. మాదకద్రవ్యాల వైపుకు వెళ్లకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**- డ్రగ్స్ నిర్మూలనలో యువత ముందుండాలి**
**- జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

బాదావత్ సంతోష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల సమాజంపై ఏర్పడే దుష్పరిణామాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని,ముఖ్యంగా యువత డ్రగ్స్ వినియోగం వల్ల ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను గుర్తించి,అప్రమత్తంగా ఉండాలని అన్నారు.మత్తు పదార్థాలను అమ్మే వారి గురించి సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత అని,ఇప్పటికే జిల్లాలో డ్రగ్స్ బారిన పడిన యువత కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,అక్కడ మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. 17%-%18 ఏళ్ల వయసులో ఉన్న యువత డ్రగ్స్ వైపు ఆకర్షితులయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో,వారికి సకాలంలో మార్గనిర్దేశనం అవసరమని విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి శారీరకంగా, మానసికంగా బలంగా ఉండాలని మత్తు పానీయాలు, సిగరెట్లు, గుట్కాలు, గంజాయి వంటి పదార్థాలు యువత ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయని హెచ్చరించారు.డ్రగ్స్ నిర్మూలనలో యువత చురుకుగా పాల్గొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

**- డ్రగ్స్‌తో భవిష్యత్తు నాశనం అవుతుంది**
**- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**

అనంతరం జిల్లా ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్ వైభవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వారంరోజుల నుండి మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లాలో అనే కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, జిల్లావ్యాప్తంగా ఉన్న కళాశాలలో పాఠశాలల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. పోలీసులకు సమాచారం అందిస్తే జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు.డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని, అందువల్ల అందరూ బాధ్యతతో ముందుకి వచ్చి, ప్రాణాంతకంగా పరిణమించే మాదకద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని కోరారు.కార్యక్రమం అనంతరం అడిషనల్ ఎస్పీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, డి.ఎస్.పి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు లత, పోలీస్‌శాఖ, సంక్షేమశాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు, పాఠశాల, కళాశాలల, విద్యార్థులు, యువకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నివారణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

– నగర మేయర్ గుండు సుధారాణి – అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా అవగాహన ర్యాలీని కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించిన మేయర్





**వరంగల్ సిటీ, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కంకణబద్దులు కావాలని నగర మేయర్ గుండు సుధారాణి పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని ఎంజీఎం కూడలి నుండి పోచమ్మ మైదాన్ వరకు మాదకద్రవ్య రహిత జిల్లా లక్ష్యంగా నిర్వహించిన అవగాహన ర్యాలీను మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అంకిత్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాల నివారణకు చర్యలు తీసుకుంటుందన్నారు. మాదకద్రవ్యాలను తీసుకోక ముందే వాటిని నివారించాలనే స్లోగన్ తో ముందుకెళుతున్నామని, మత్తు వల్ల కలిగే అనర్థాల గురించి చిన్నతనంలోనే పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో కాలేజీలలో యూనివర్సిటీలలో డ్రగ్స్ నివారణ కమిటీలు వేయాలన్నారు. యువత ఒత్తిడిని అధిగమించడానికి యోగ, శారీరక శ్రమ చేయాల న్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలసికట్టుగా ముందడుగు వేసి వరంగల్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని అన్నారు. సమాజంపై మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇతర అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణ, నిబద్ధత పట్టుదలతో జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చునని అన్నారు. సమాజంలో ఏ ఒక్కరు డ్రగ్స్ కు బానిస కాకుండా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఈ ఉద్యమంలో యువత సైనికుల్లా ముందుకెళ్లాలని, అధికారులు భాగస్వామ్యులై ఉన్నామని కలెక్టర్ తెలిపారు. డిసిపి అంకిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని, డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని, అందువల్ల అందరూ బాధ్యతతో ముందుకు వచ్చి ప్రాణాంతకంగా పరిణమించే మాదకద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం మాదకద్రవ్యాల నివారణకు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ జన్ను శిభారాణి, ట్రైనీ కలెక్టర్లు జయసింహ, హరిప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జెడ్పి సిఈఓ రామిరెడ్డి, డిఆర్డిఓ కౌసల్యదేవి, డీఈఓ జ్ఞానేశ్వర్, అధికారులు, సిడిపిఓలు, పోలీస్ అధికారులు సీఐ గోపి, రామకృష్ణ, మెప్మా సిబ్బంది, ఎవిపి కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోడిమల శ్రీనివాసరావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడాలకు ఎంపికైన విద్యార్థులు



**టేకుమట్ల జూన్ 26 ప్రజాజ్యోతి :** తెలంగాణలోని క్రీడా పాఠశాలలో జరుగుతున్న ఎంపిక ప్రక్రియలో భాగంగా బుధవారం భూపాలపల్లి జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో గర్మిళ్ళపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నుండి నాలుగవ తరగతి చదువుతున్నా వంగల రితిక,కాసాని కృతిక,నల్లగాసె కావ్య శ్రీ.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినారు. ఇది పాఠశాలకే గర్వకారణంగా నిలిచిందని వారిని మండల విద్యాశాఖ అధికారి చిదిరాళ సుధాకర్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొట్టే ప్రసాద్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంపల స్వామి, గర్మిళ్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు, పి.ఇ.టి పృథ్వీ,సిఆర్పి నాగరాజు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## మృతుల కుటుంబాలను పరమర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**టేకుమట్ల జూన్ 26 ప్రజాజ్యోతి :** టేకుమట్ల మండలం లోని ఏంపేడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొలిపాక రాజయ్య తండ్రి కొలిపాక దాస్ అలాగే మాజీ వైస్ ఎం.పి.పి సట్ల కొమురయ్య గౌడ్ తల్లి సట్ల అమృతమ్మ విరు ఇద్దరు అకాల మరణం చెందినారు విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి వారి కుటుంబసభ్యులను పరమర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్,బందేల నరేష్,ఆకునూరి తిరుపతి,మాజీ ఎంపిటిసి పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్ యాదవ్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, బిల్లకంటి ఉమేందర్ రావు,పొన్నం చంద్రయ్య,గువ్వాడి లక్ష్మణ్,లింగంపల్లి ప్రభాకర్ రావు,చెలకాని శంకర్,రవీందర్,పాల శంకర్,దేవేందర్ పటేల్, బాబు,రవి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత మిత్రుల కుటుంబాల ఆపదలలో అండగా ఉంటాం



**రాయపర్తి ,జూన్ 26, ప్రజాజ్యోతి :** వరంగల్ – రాయపర్తి మండలంలో 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రురాలి (క్లాస్మేట్)కుటుంబానికి తోటి మిత్రులు గురువారం ఆర్థిక సహాయం అందచేశారు. రాయపర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2005 – 2006 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి చదివిన ఐత రజిత తల్లి కొమురమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందింది. తోటి మిత్రులు దశ దినకర్మ సందర్భంగా గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తొమ్మిది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పదవ తరగతి బ్యాచ్ లో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటామని తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసుకుని 20 సంవత్సరాలు అవుతున్న కలిసి చదువుకున్న అభిమానాన్ని మరువకుండా ఇప్పటికి అందరూ ఐక్యతగా ఉండడం అభినందనీయం అని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పరమేశ్వర్, ఉండాడి సురేష్, టి మహేశ్వరి, ఐత రాజు,ఐత రాజేష్, ఉండాడి రవీందర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గాజర్ల రవికి నివాళులర్పించిన నేతలు



**టేకుమట్ల జూన్ 26 ప్రజాజ్యోతి :** మారేడుమిల్లి ఎన్కౌంటర్లో మరణించిన కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ (గణేష్,ఉదయ్)చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.ముందుగా గాజర్ల రవి భారీ చిత్రపటాన్ని ఆయన సోదరులైన గాజర్ల అశోక్ కు అందించి ఆవిష్కరించారు. అనంతరం చిత్రపటాన్ని అక్కడే ఏర్పాటు చేసి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు.జోహార్ కామ్రేడ్ రవన్న అంటూ నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు.మృతుని కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్,కంకటి రాజవీరు గౌడ్,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,రావుల విష్ణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంజాల రవీందర్ గౌడ్, బాలగోని రమేష్ గౌడ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకుల దాడికి నిరసనగా రాస్తారోకో



**మహాముత్తారం, జూన్ 26. ప్రజాజ్యోతి :** ప్రజల పక్షాన నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రజా సంఘాల నాయకులు జర్నలిస్టులు అన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండల ఆంధ్రజ్యోతి విలేఖరి శ్రీకాంత్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకుల దాడికి నిరసనగా గురువారం మహాముత్తారం మండలంలోని యామనపల్లి చౌరస్తాలో మహాముత్తారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల మద్దతుతో ధర్నా, రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, టీజీ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, టీజీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ లు మాట్లాడుతూ ప్రజల పక్షాన నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులపై భౌతిక దాడులకు దిగడం సరైనది కాదని,ఏదైనా సమస్య ఉంటే పరిష్కారానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని,దాడులు సరైన విధానం కాదని తెలిపారు. దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని లేనిపక్షంలో జర్నలిస్టుల పక్షాన ఉద్యమించవలసి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహాముత్తారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తాటిబాపు జర్నలిస్టులు రంగు శ్రీనివాస్, కండేల రామచందర్, జాడి రాజు, బోడ రాజు రోడ్డ సురేష్, గణేష్, షఫీ, సుశాంత్, దుర్గం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గాజర్ల రవి కుటుంబాన్ని పరామర్శించిన టేకుమట్ల విలేకరులు



**టేకుమట్ల జూన్ 26 ప్రజాజ్యోతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో ఇటీవల జరిగిన ఎన్కౌంటర్లో మృతిచెందిన గాజర్ల రవి అలియాస్ (గణేష్, ఉదయ్) కుటుంబ సభ్యులను టేకుమట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్ మండల విలేకరులతో కలిసి గాజర్ల రవి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ (ఐతు),అన్న సమ్మయ్య(అజాద్) కుమారుడు నవీన్ లను ఎన్కౌంటర్ జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. పరమార్శించిన వారిలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గొల్లెపెల్లి సంతోష్ గౌడ్,ఉపాధ్యక్షుడు అంబుల కుమారస్వామి, కొయ్యల రాములు, గండు నరేష్,నేరెళ్ల ఓం నారాయణ,బొంగోని తిరుపతి,దొడ్డ వినయ్, కన్నూరి రమేష్, పోశాల నరేష్, దేవేందర్ పటేల్, సుంకరపెల్లి దేవేందర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దర్తి ఆబా జనబాగిదారి అభియాన్ ప్రజలకు అవగాహన ప్రయోజన శిబిరం

– గిరిజన సంక్షేమం దార్శినికత నుండి లక్ష్యం వరకు
– జూన్15 నుండి జులై 15 వరకు నిర్వహిస్తారు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని..– అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి



**పర్వతగిరి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల కోసం ప్రత్యేకంగా మొత్తం రాష్ట్రం లోనే 924 ఊర్లను ఎంచుకుంది వరంగల్ జిల్లాలో 15 ఊర్లను మాత్రమే ఎంచుకుంది. దాంట్లో భాగంగానే పర్వతగిరి మండలం పరిధిలోని రావూరు రెవిన్యూ గ్రామాన్ని ఎపిక చేయడం విశేషం. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన ప్రజలకు గురువారం రోజు సీత్య తండాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి హాజరై మాట్లాడుతూ ఈ సదస్సులో ఆధార్ కార్డు, ఆయుష్మాన్ భవ కార్డు, పీఎం కిసాన్ పథకం ప్రయోజనాలు, జన్ ధన్ అకౌంట్, స్కాలర్ షిప్ కవరేజ్ ఇతర సంబంధిత సామాజిక భద్రతా పథకాల మీద అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులలో గిరిజన ప్రజలు పాల్గొని ఆయా పథకాల ప్రయోజనాలు తెలుసుకొని వాటి ద్వారా లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కృష్ణయ్య, మండల తాసిల్దార్ టి వెంకటస్వామి ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ పిహెచ్సి డాక్టర్



హృదయ రాజు, డిటిసిఎస్ మధుసూదన్ జి,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పి.రమేష్, ఎంపీఓ శేషు, వివిధ బ్రాంచి మేనేజర్లు, ఏపీవో సుశీల్ కుమార్, ఏపీఎం తోట కృష్ణమూర్తి, ఆధార్ సెంటర్ ప్రతినిధి శ్రీనివాస్, ఏవో, మహిళా సంఘ లీడర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఎస్టి యువతి యువకులు మహిళలు రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అసిస్టెంట్ లైన్మెన్‌కు కరెంట్ షాక్



**హసన్ పర్తి, జూన్–26(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం జయగిరి సబ్ స్టేషన్ పరిధిలో గల అనంతసాగర్ కెనాల్ క్రింద రెండో ట్రాన్స్ ఫారం మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాస్తూ అసిస్టెంట్ లైన్మెన్ బొల్లోజు చంద్ర మూర్తి కరెంట్ షాక్ గురయ్యాడు.స్థానికులు ట్రాన్స్ ఫారం పై నుండి కిందకు దించి 108 అంబులెన్సు కు ఫోన్ చేయడంతో అక్కడికి చేరుకున్న 108 అంబులెన్సు సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ విద్యాసాగర్, పైలెట్ రాజు సహాయంతో ప్రథమ చికిత్స అందిస్తూ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

## మాదక ద్రవ్యాలపై అవగాహనా సదస్సు..






**పరకాల జూన్ 26 (ప్రజాజ్యోతి) :** పరకాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సీఐ తాతాజీ అధ్యక్షతన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పరకాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని దామెర మండలం కేర్ ఫార్మసీ కాలేజీ లో మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ సీఐ చాతాజీ ఎస్సై జ్యోతి. సిబ్బంది లక్ష్మణాచారి .సమ్మయ్య.విజయ్ కుమార్ కేర్ ఫార్మసీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ రవికృష్ణ అధ్యాపకులు శ్రీ రమ్య స్వాతి కీర్తి నాగరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు





**భీమదేవరపల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** భీమదేవరపల్లి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ మధ్యకాలంలో ఎన్నో అవినీతి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఏసీబీ అధికారులు రైడ్ చేయడం సంచలనం గా మారింది. ఏసీబీ డి.ఎస్.పి సాంబయ్య కథనం ప్రకారం భీమదేవరపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించగా డాక్యుమెంట్ రైటర్స్ వద్ద 96,800 రూపాయలు నలుగురి వద్ద దొరికినట్లు తెలిపారు. డీజీ ఉత్తర్వుల మేరకు తనిఖీలు నిర్వహించగా 2023.. 24 సంవత్సరం డాక్యుమెంట్లు కూడా కార్యాలయంలో దొరికినట్లు, చెల్లించాల్సిన ఫీజు కంటే అధిక మొత్తం వసూలు చేస్తున్నారని ఈ ఆకస్మిక తనిఖీల్లో బయటపడ్డట్లు డిఎస్పి తెలిపారు. డాక్యుమెంట్ల పైన కోడుభాషలో ఎవరి డాక్యుమెంట్లు అనే సింబల్ వేస్తున్నారని ఇది చట్ట విరుద్ధమని ఆయన అన్నారు. అనుమతి లేకుండా డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయంలోనికి రావడం చట్టవేరుద్దామని డిఎస్పి సాంబయ్య అన్నారు. ఇకనుండి ఎవరు లంచం అడిగిన టోల్ ఫ్రీ నెంబర్ 1 0 6 4 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ తనిఖీల్లో ఏసీబీ, ఇన్స్పెక్టర్లు ఎల్ రాజ, ఎస్ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ పాలకవర్గం ఎన్నిక

– అధ్యక్షులుగా అన్వర్ భాష



**భీమదేవరపల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలోని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ నూతన పాలకవర్గం ఎన్నికను నిర్వహించినట్లు సూపర్వైజర్ వీరస్వామి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన అధ్యక్షుడిగా అన్వర్ భాష, డైరెక్టర్లుగా నాగిల్ల బాబు, నీలం సమ్మయ్య, పోలు మల్లయ్య, నీలం రాజయ్య, అన్నబోయిన బుగులయ్య, సెక్రటరీగా ఇట్టబోయిన తిరుపతి ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు పాత పద్ధతిలోనే నోటిఫికేషన్ విడుదల చేయాలి..!

–నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధరవాత్ సాంబ నాయక్

**సంగెం, జూన్ 26 (ప్రజాజ్యోతి):** లంబాడి ఆరె ఎరుకల భాషాల పరంగా నాయక్ పార్టీ స్థాపించడం జరిగిందని నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ సాంబయ్య నాయక్ అన్నారు.ఈ సందర్భంగా సాంబానాయక్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికలలో పాత పద్ధతిలోనే నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలు పురుషులకు ఎంపీటీసీ,జెడ్పీటీసీ వారి స్థానాలకు వారినే కేటాయిస్తానని అన్నారు.ఓబీసీ జనరల్ అన్ని కుల వర్గాలకు సీట్లు కేటాయిస్తానని తెలిపారు.నాయక్ పార్టీలో బి ఫాములు కావాలనుకునే వాళ్లు 9618940595 నంబర్ ను సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

## మహిళా సంఘాల బలోపేతంలో పతాధికారులు కీలకం..

– అడిషనల్ డిఆర్ డిఏ రేణుకాదేవి




**సంగెం, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** గ్రామ మహిళా సంఘాల బలోపేతం కావాలంటే గ్రామ సంఘంలోని అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి పతాధికారుల పాత్ర చాలా కీలకమని అడిషనల్ డిఆర్ డిఏ రేణుకా దేవి అన్నారు.గ్రామీణ పేదరిక నిర్మూలన–గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం రోజున శాంతి మండల సమైక్య సంగెం మండలంలోని 49 గ్రామసంఘాలలోని అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారులకు 3 రోజుల పలు అంశాలపై శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ..పుస్తక నిర్వహణ విధిగా నిర్వహించాలని చెప్పారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష యోజన,వ్యక్తిగత భీమా బ్యాంకు రుణాల వడ్డీ లేని రుణాలు,బ్యాంకు లింకేజీ,స్త్రీనిధి రుణాలపై, రుణాల చెల్లింపు సంఘ సభ్యులకు వివరించాలన్నారు.ప్రతి విషయం పైన ఇతరుల పై ఆధారపడి మోసపోవద్దని, ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటే లావాదేవీల పైన అవగాహన వస్తుందని అన్నారు.ప్రతి గ్రామ సంఘంలో జరిగే లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించినప్పుడే గ్రామ సంఘాలలో ఉన్న సంఘాలకు నమ్మకం కలుగుతుందని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డిపిఎం యం.దయకర్,ఏపీఎం దుంప్పెటి.కిషన్,యస్ ఆర్ పిలు కె.లక్ష్మి,హెచ్.ప్రమీల,సిసిలు సురేశ్, రాజయ్య, ఏలియ, కార్యాలయ అకౌంటెంట్ సుజాత,కృష్ణ,శివరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## కొలను పెల్లి గ్రామంలో తోట రాదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు



**రాయపర్తి, జూన్ 26, ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కోలన్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోట నర్సింగం, పిఎసిఎస్ డైరెక్టర్ తోట యోగనందం తల్లి తోట రాధమ్మ గురువారం అనారోగ్యంతో మరణించగా, వారి పార్థివ దేహానికి పూల మాల వేసి, నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల మాజీ ఎం పీ పీ జినుగు అనిమి రెడ్డి, కోలన్ పల్లి పి ఎ సి ఎస్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ సీనియర్ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు వంగళ నర్సయ్య, మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, కడుదుల నర్సింహా,తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**అందుకు అన్ని వర్గాల వారు సహకరించాలి**

**తుంగతుర్తి తహసిల్దార్ దయానందం**

**ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ**

**హాజరైన సివిల్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, తుంగతుర్తి, మద్దిరాల,నూతనకల్ ఎస్సైలు**

**తుంగతుర్తి, జూన్ 26,(ప్రజా జ్యోతి):** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని.. అందుకు పోలీసుశాఖ, యువత, సమాజంలోని అన్ని వర్గాల వారు సమష్టిగా కృషి చేయాలని తుంగతుర్తి తహసిల్దార్ దయానందం పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం–అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురసరించుకొని తుంగతుర్తి మండల కేంద్రంలో ఐసిడిఎస్, పోలీసు,ఎక్సైజ్ శాఖ, ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులతో



అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు గురువారం వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ దయానంద్, సీఐ నరసింహారావు, ఎక్సైజ్ సీఐ రజిత, సిడిపిఓ శ్రీజ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించి.. మాట్లాడుతూ సమాజానికి పట్టిన చీడపురుగు లాంటి డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతో ఉన్నదన్నారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతోపాటు కళాశాలల్లో పోలీస్ శాఖ ద్వారా ప్రభుత్వ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సాధారణ ప్రజలు, విద్యార్థులంతా డ్రగ్స్ రహిత సమాజం తమ బాధ్యతగా భావించాలన్నారు. మత్తు పదార్థాల బారిన పడడంతో యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందనీ, యువతీ యువకులు వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మద్దిరాల, నూతనకల్ ఎస్సైలు క్రాంతి కుమార్, వీరన్న, ప్రవీణ్ కుమార్, ఎక్సైజ్ ఎస్సైలు మూర్తి, జయ ప్రకాష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర శ్రమతోనే విజయాలు సాధ్యం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ జూన్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్లు ప్రారంభించారు. సామాజిక బాధ్యతగా చేపట్టిన కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం వేదికగా డిగ్రీ, పీజీ విద్యార్థులకు పోటీ పరీక్షలకు శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం మూడు సంవత్సరాల ఒప్పంద పత్రాలను రిజిస్టర్ ఆచార్య అలువాల రవి వ్యవస్థాపక చైర్మన్ కృష్ణ ప్రదీప్ లు పరస్పరం





పంచుకున్నారు. ఈ శిక్షణ తరగతుల్లో నైపుణ్య అభివృద్ధి, మెంటరింగ్ ద్వారా సివిల్స్ పై అవగాహన, ప్రధాన ఉద్దేశాలుగా చరిత్ర నైతిక విలువలు పాలిటి భారతీయ సమాజం పరిపాలన ఆర్థిక వ్యవస్థ మూర్తిమత్వ%శీ%, అంతర్జాతీయ సంబంధాలు వంటి మొత్తం 12 అంశాలలో విద్యార్థులకు శిక్షణ అందించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ విద్యార్థులు స్వభావాన్ని వీడి స్పష్టమైన అవగాహనతో సమయపాలన నిరంతర పరిశ్రమతో విజయాలు అందుకోవాలని సూచించారు. అవాంతరాలను అధిగమిస్తూ నిర్మాణాత్మక ఆలోచన విధానాన్ని అలవర్చుకొని విజయ పాదములో ముందుకు సాగాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యత, మానవీయ సమాజ నిర్మాణ లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు తమ ఐక్యక అంశాలను గుర్తించి వాటిలో నిష్ణాతులుగా తయారైతే విజయం సొంతమని తెలిపారు. యూపీఎస్సీ సాధనలో తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సహనం, కరుణ, స్వీయ క్రమశిక్షణ



వంటి సుగుణాలను అలవర్చుకొని ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి యాజమాన్యం ఎప్పుడు సిద్ధమని విద్యార్థులు అధ్యయనంపై దృష్టి సారించాలని సూచించారు. సంస్థ చైర్మన్ కృష్ణ ప్రదీప్, చీఫ్ మెంటర్ భవాని శంకరులు శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను విద్యార్థులకు వివరించారు. స్థిరత్వం, కరుణ సామాజిక బాధ్యతగా స్వీకరించి ప్రతి అంశాన్ని పలు కోణాల్లో పరిశీలించే నైపుణ్యం శక్తి సామర్థ్యాలు అలవర్చుకున్నప్పుడే యూపీఎస్సీ సాధన సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఆలువాల రవి, స్టూడెంట్ వెల్ఫేర్ మరియు ఇండస్ట్రీ కనెక్ట్ డైరెక్టర్ డా సురేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్ సుధారాణి, కె అరుణప్రియ, డా ప్రేమ్సాగర్, డా మద్దిలేటి, డా లక్ష్మీ ప్రభ, డా అనితా కుమారి, డా ఇందిరా, తదితర అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికంపై ఆశావహుల హడావుడి



**ఎన్నికల కోసం గల్లీ లీడర్స్ ఎత్తుకు పైఎత్తులు**

**కొందరి లోకల్ లీడర్స్ తో అధికార పార్టీకి తలనొప్పి?**

**తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది.స్థానిక సమరం కోసం నోటిఫికేషన్స్ రాకకోసం గ్రామాల్లో ఆశవాహులు ఎదురు చూస్తున్నారు.అయితే గత ఏడాది జనవరి 31న తేదీతో పంచాయతీల సర్పంచ్ లా పదవికాలం ముగిసి 19 నెలలు గడుస్తున్న ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడింది.దీంతో స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాల్లో పనులు కొనసాగిస్తున్న అభివృద్ధి మాత్రం కుంటుబడ్డాయి.దీంతో గ్రామాల్లో స్థానిక ఎన్నికలలో నిలబడడం కోసం కొందరు ప్రజల మెప్పుకోసం తోచినట్టుగా అభివృద్ధిలకు శ్రీకారం చూడుతున్నారు.ముఖ్యంగా ప్రధాన పార్టీలో గల్లీకో లీడర్ ముందుకోస్తున్నాడు.ఇటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అటు బిఆర్ఎస్ నాయకులతో పాటు వామపక్ష లీడర్లు కూడా మేమున్నామంటూ గ్రామల్లో జోరుకు ప్రచారం చేసుకుంటున్నారు.**

**చింతపల్లి, జూన్ 25 (ప్రజాజ్యోతి):** చింతపల్లి మండలంలోని మొత్తం 34 గ్రామ పంచాయతీలకు 15 నుండి 20 పంచాయతీలో మాత్రమే రిజర్వేషన్లు మారనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.మిగతా గ్రామపంచాయతీలో ఒకే క్యాటగిరికి సంబందించిన కులాలు ఉండటంతో ఎలాంటి మార్పు ఉండదని ఆయా గ్రామాల లీడర్లు బల్లగొట్టి చెపుతున్నారు.అయితే అసెంబ్లీ ఎన్నికల కంటే స్టానికి ఎన్నికలే రసవత్తరంగా జరుగుతాయానీ ప్రచారం జరుగుతుంది.ఇప్పటికే కొందరు లీడర్లు లోలోపల ఓటర్లను మభ్యపెడుతూ వాళ్లకు అవసరమైన చిన్నచితక పనులు చేసిపెడుతూ ఆకట్టుకుంటున్నారు.అయితే రిజర్వేషన్లు ఎటు తెలకపోవడంతో అయోమయంలో పడ్డారు.కొంతమంది లీడర్లు మాత్రం ఏకభిప్రాయంతో ఉన్నారు.పోటీలో పార్టీలు సహకరించక పోయిన అనుకునే విదంగా టికెట్ ఇవ్వకపోతే పార్టీలు మారుతామని లేదా పార్టీలకు సంబంధం లేకుండా ఇండిపెండెంట్ గా పోటీ చేస్తామని హెచ్చరిస్తున్నారు. స్టానికి ఎన్నికలపై ఫోకస్ రోజుకో గ్రామపంచాయతీపై ప్రజాజ్యోతి లో ప్రత్యేక కథనం.

# ప్రభుత్వ పాఠశాలలోనే ప్రతిభావంతులు

**మండల ఉత్తమ పాఠశాల ఎంపికలో ఉపాధ్యాయుల కృషి అనలేనిది**

**దాయం రాజీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి**

**తుంగతుర్తి, జూన్ 26,(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ బడుల్లోనే ఉపాధ్యాయుల కృషితో



ప్రతిభావంతులైన విద్యార్థులు తయారవుతారని దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల సూర్యాపేట జిల్లాలో మండల ఉత్తమ పాఠశాలగా ఎంపికైన సందర్భంగా రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం గ్రామస్తుల సమక్షంలో ఝాన్సీ రాజిరెడ్డి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ... మన గ్రామ పాఠశాల జిల్లా స్థాయిలో మండల ఉత్తమ పాఠశాలగా ఎంపిక అవడం ఈ గ్రామ ప్రజలుగా మనకు ఎంతో గర్వకారణం అన్నారు. పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు విద్యాబుద్ధులు నేర్పించడంతో మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు తమ బిడ్డలను ఈ పాఠశాలలో చేర్పించడం చాలా సంతోషకరమన్నారు. అదేవిధంగా ఈ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల తమ బిడ్డలను ఇదే పాఠశాలలో చేర్పించడంతో మన గ్రామానికి ఎంతో పేరు ప్రతిష్టలు వస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో ఈ పాఠశాల అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని హామీ ఇచ్చారు.మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. ఈ ప్రాంత విద్యార్థులను మట్టిలో మాణిక్యాలుగా తయారు చేయడానికి ఈ పాఠశాల ఉపాధ్యాయులు కీలకపాత్ర చేస్తున్నారని అన్నారు. వెంపటి ప్రాథమిక పాఠశాలను



కార్పొరేటుకు జీటుగా తయారుచేసి పేదలకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ముందుకు వెళ్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు.మండల విద్యాధికారి బోయినీ లింగయ్య మాట్లాడుతూ... ఈ పాఠశాల ఇంతలా అభివృద్ధి చెందడానికి ఈ గ్రామస్తుల సహాయ సహకారాలు ఎనలేనివి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బోయినీ లింగయ్య, ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరీ వెంకట్రామ నరసమ్మ, విశ్రాంత ఉపాధ్యాయులు సుదగాని రాజయ్య, మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ భాషబోయిన వెంకన్న, ఎనగందుల మల్లేష్ నేత, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం చేస్తాం : నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

**నిడమనూరు, జూన్ 26(ప్రజాజ్యోతి):** పేదల సొంతింటి కల సాకారం చేస్తామని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందురు జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని గురువారం నిడమనూరు మండలం శాఖాపురం,ముకుందాపురం గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమం నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం చేతుల మీదుగా



ప్రారంభించారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎడవెల్లి వల్లభ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంగి శివ మారయ్య ,కొండ శ్రీనివాస్ రెడ్డి ,చేకూరి వంశీ ,మంజుల శ్రీనివాస్,గ్రామ శాఖా అధ్యక్షులు మోసాల శ్రీను , ఇందిరమ్మ కమిటీ సభ్యులు గంట భాగ్యలక్ష్మి ,పోలేపల్లి మల్లేశ్వరి ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జేర్రిపోతుల దేవయ్య , గనిపల్లి చిన్ని, పోలేపల్లి ఇస్సాక్, పోలేపల్లి శ్రీను, ఊట్కూరి వెంకయ్య, గ్రామ పార్టీ గజ్జి మధు,సలీకంటి సత్యం, మండారి శివ,గ్రామ పంచాయితీ సెక్రటరీ అశోక్ , పంచాయితీసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీక్ ఫౌండేషన్ సౌజన్యంతో ఆధునికరించిన భవిత కేంద్రాన్ని మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దాలి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆధునికరించిన భవిత కేంద్రాన్ని ప్రారంభం**

**నల్గొండ, జూన్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రతీక్ ఫౌండేషన్



సౌజన్యంతో ఆధునికరించిన భవిత కేంద్రాన్ని మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం అయన నల్గొండ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆధునికరించిన భవిత కేంద్రాన్ని ప్రారంభించారు. భవిత కేంద్రం లో విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఆట వస్తువులు, ప్రత్యేక పరికరాలు, సౌకర్యాలను మంత్రి పరిశీలించారు. కేంద్రం నిర్వాహకులతో మంత్రి మాట్లాడుతూ ఇంకా ఏవైనా సౌకర్యాలు అవసరమైతే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇదివరకే ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని, ఇంకా ఎలాంటి సౌకర్యాలు కావాలో తెలియజేయాలని కోరగా, స్పీచ్ థెరపీ ఏర్పాటు చేయాలని, వారానికి రెండుసార్లు విద్యార్థులకు స్పీచ్ తెరఫీ ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలుపగా, అందుకు మంత్రి అంగీకరించారు. కాగా భవిత కేంద్రం ఆధునికీకరణ, యాక్టివిటీ రూమ్, ఇతర మౌలిక వసతుల పనులకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇదివరకే 10 లక్షలు మంజూరు చేయగా, జిల్లా కలెక్టర్ నిధుల ద్వారా మరో ఏడు లక్షల



రూపాయలను భవిత కేంద్రంపై వెచ్చించడం జరిగింది. భవిత కేంద్రంలో సౌకర్యాలు లోటు లేకుండా చూసుకోవాలని, ప్రత్యేకించి ఏ సి ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి భోజనం పెడుతున్నారని అడగగా, పౌష్టికాహారంతోపాటు, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామని సెంటర్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, ఎస్పీ శరత్చంద్ర పవర్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఈఓ బిక్షపతి, ఎంఈఓ అరుంధతి, ఇతర అధికారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పిటిసి లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# మత్తుతో జీవితం చిత్తు..!

**హాలియా,జూన్26(ప్రజా జ్యోతి) :** మాదక ద్రవ్యాలతో జీవితం చిత్తవుతుందని వీటికి దూరంగా ఉండాలని హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవి రెడ్డి సతీష్ రెడ్డి ఎస్ ఐ సాయి ప్రశాంత్ లు అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం




పురస్కరించుకొని గురువారం హాలియా పట్టణంలో ప్రభుత్వ వివిధ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల అవగాహన ర్యాలీ నిర్వహించారు.పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని మత్తు



పదార్థాలకు బానిసై జీవితం నాశనం చేసుకోవద్దని చెప్పారు.డ్రగ్స్ కు దూరంగా ఉంటేనే జీవితాలు ఉన్నతమైన స్థానాన్ని దక్కించుకుంటారని లేకపోతే జీవితాలను అందాకారంలోకి నెట్టి వేయబడతాయని అన్నారు.డ్రగ్స్ వినియోగించే వారి గురించి విద్యార్థులకు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు రాజా రమేష్ యాదవ్,ఎక్సైజ్ సిఐ కల్పన,మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి,డాక్టర్ రామకృష్ణ,ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టే బోయిన అనిల్ కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు వర్ర వెంకటరెడ్డి, నల్లబోతు వెంకటయ్య,ప్రసాద్ నాయక్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్ పోలీస్ సిబ్బంది శ్రవణ్ కుమార్,హఫీస్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ జూన్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం, నార్కట్పల్లి, బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం రిజర్వాయర్ను గురువారం



ఆకస్మికంగా పరిశీలించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిగిలిన 1800 ఎకరాల భూసేకరణను త్వరితగతిన పూర్తి చేస్తే లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లింపులో జాప్యం చేయొద్దని రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్కు స్పష్టమైన సూచనలు చేశారు. రెండు పంపులను ప్రారంభించి బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్లోకి నీటి ప్రవాహం, పంటల సాగు, చెరువుల నింపుదల ద్వారా భూగర్భ జలాల మెరుగుదలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సందర్శనలో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్, ఉదయ సముద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# సిడిసి చైర్మన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా..?

## - ఎల్లారెడ్డి కాంగ్రెస్‌కు భారీ షాక్ - సిడిసి చైర్మన్ మహమ్మద్ ఇర్షాదొద్దీన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 26.** ఎల్లారెడ్డి కాంసెన్సీ సీనియర్ కార్యకర్త సదాశివనగర్ గాయత్రి షుగర్స్ షుగర్ కేన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(సీడీసీ) చైర్మన్ ఇర్షాదొద్దీన్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావుకు లేఖ రాశారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పీఏల పెత్తనం, వారు ప్రవర్తించే తీరుతోనే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు. గత బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ఎమ్మెల్యేగా మదన్ మోహన్ రావు గెలుపు కోసం కష్టపడ్డానని తెలిపాడు.

**అడుగడుగునా అవమానమే..!**

కొంతకాలంగా పార్టీకి పూర్తి విధేయులైన వారిని అడుగడుగునా అవమానపరుస్తూ విస్మరిస్తూ, పార్టీద్రోహులకు కీలక బాధ్యతలు అప్పగించడం తనను తీవ్రంగా బాధించిందన్నారు. ఇక్కడ మొత్తం ఎమ్మెల్యే పీఏల పెత్తనం నడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**సొంత పార్టీ నేత షబ్బీర్ అలీని ఎవరైనా కలిస్తే..!**

తమ దగ్గరికి రావద్దని అంటున్నారని వాపోయారు. అంతే కాకుండా తమ వాట్సాప్ గ్రూపులో నుండి ఎవరినీ లెక్కచేయకుండా తొలగిస్తున్నారని పేర్కొన్నారు.



**ఎల్లారెడ్డి నియోజకవర్గంలో..!**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కష్టపడ్డ ఏ నాయకునికి ఎలాంటి గౌరవం లేదని, ఏ కార్యక్రమం జరిగినా మండల ప్రెసిడెంట్లకు గాని వివిధ హోదాలో ఉన్న నాయకులకు గాని ఎలాంటి సమాచారం ఉండదని పేర్కొన్నారు. వివిధ మండలాల్లో ఉన్న అధికారులకు పీఏలు ఫోన్లు చేసి ఏ నాయకుడు వచ్చినా ఏ కార్యకర్త వచ్చిన తాము చెప్పేవరకు పని చేయవద్దని అధికారులకు చెప్పడం జరిగిందన్నారు. ప్రతి విషయంలో పీఏలు పెత్తనం చేస్తూ వారి హుకూం ప్రకారమే నాయకులు నడుచుకోవాలని, అన్ని విషయాల్లోనూ పీఏలే ముందు నిలబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యే మంచివారే కానీ..!**

ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చాలా మంచివారని, పీఏలు చేసే వ్యవహారాలు వారికి తెలియడం లేదని, గత కొన్ని రోజుల నుంచి తాను చాలా సార్లు చెప్పడం జరిగిందని వివరించారు. పీఏల తీరు వల్లే తాను పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయదలుచుకున్నట్టు పేర్కొన్నారు. తన రాజీనామాను ఆమోదించాలని సిడిసి చైర్మన్ ఇర్షాదుద్దీన్ కోరారు. ఆత్మగౌరవాన్ని చంపుకుని పార్టీలో కొనసాగలేనని స్పష్టం చేశారు. శుక్రవారం కామారెడ్డిలో మీడియా సమావేశం నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడిస్తానని పేర్కొన్నారు.

# విద్యుత్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలి



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 26:** విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని శ్రీ శ్రావణ్ కుమార్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్- కామారెడ్డి స్పష్టం చేశారు. రైతులు, వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని వివరించారు . కంటికి కనపడని విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతి వైర్లలో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలని అన్నారు .. తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు, ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి టీజీ ఎన్ పి డి సి ఎల్ టోల్ ఫ్రీ న%శీ%.1912 ద్వారా తెలియచేయగలరు..ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెము వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని , తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. పశువుల యాజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫర్మర్లు , స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు . ఒక వేళా కరెంట్ వైర్లు కింద పడి ఉంటె కాపరి వాళ్ళు గమనించి పశువులను వాటిని తాకకుండా అప్రమత్తం చేయాలనీ కోరుతున్నామన్నారు. ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు మరియు సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది... ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని కర్ర, ప్లాస్టిక్ లాంటి వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం. వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు ఎర్తింగ్ పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు. ...ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వ్ తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు ... రైతులు, వినియోగదారులు స్వయంగా చిన్న మరియు పెద్ద కరెంట్ పనులను సొంతంగా చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని , అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. లి విద్యుత్ కంచె ల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి . కావున రైతులు అప్రమతంగా ఉండాలని , ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరుతున్నాము. లి విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం చట్ట రీత్యా నేరం అని ఆయా రైతులకు తెలుపగలరు. లి విద్యుత్ సిబ్బంది చేయదగిన పనులు అనగా, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం. ..వ్యవసాయ మోటార్లకు మరియు గృహాలలో నాణ్యత గల,అతుకులు లేని సర్వీసు వైరును మాత్రమే ఉపయోగించండి.గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్ గార్లను సంప్రదించి వారి సేవలను పొందండి. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన టీజీ ఎన్ పి డిసి ఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు.

# శ్రీ వీర హనుమాన్ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 26.** మాచారెడ్డి మండల కేంద్రం గజ్యా నాయక్ తండ ఎక్స్ రోడ్ లోని శ్రీ వీర హనుమాన్, వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ, ఏఐసీసీ సెక్రెటరీ విష్ణు నాథన్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శేట్కార్ లు హాజరైనారు. శ్రీ వీర హనుమాన్ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యులతో షబ్బీర్అలీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు.శ్రీ వీరహనుమాన్ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా శనిశెట్టి రాజమౌళి. డైరెక్టర్లుగా. ఏ.రాజేశం., భుక్య శాంతి, సత్యనారాయణ., టి దేవయ్యలను, ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. వీరహనుమాన్ వెంకటేశ్వర స్వామి ఆలయం చాలా పురాతన మైనది మరియు మహిమలు గలదని అన్నారు. నాకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన స్వామి వారికి రుణపడి ఉంటానని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని స్వామి వారి కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని దాన్ని అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కోరికలు కోరుకున్న వారికి కోరికలు నెరవేరుతాయని ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉ ంటుందని అన్నారు. ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీడియా పై దౌర్జన్యం

**- పోలీసుల ఓవరాక్షన్ - జిల్లా ఆసుపత్రిలో ఆంక్షలు**
**- చోద్యం చూస్తున్న సూపరింటెండెంట్**





**నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 25 :** నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రి(జిజిహెచ్) లోఅమానవీయ ఘటనపై కవరేజికి వెళ్లిన మీడియాపై అక్కడి పోలీసులు ఓవరాక్షన్ చేశారు. బాధితుల ఇంటర్వ్యూ చేస్తుండగా విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా కెమెరా లాక్కునే ప్రయత్నం చేశారు. ఇదంతా సినిమాలోలా ఆసుపత్రి సూపరింటెండెంట్ మౌనం వహించడం విశేషం. ఆర్మూర్ మండలం పెర్కిట్ కు చెందిన బుజ్జమ్మ అనే వృద్ధురాలు కాలినొప్పితో ఆసుపత్రి కి వచ్చారు. వైద్యం కోసం వచ్చిన ఆమెకు చికిత్స చేయకుండా బయట షెడ్డులోకి తరలించారు. ఈ విషయం తెలియడంతో ప్రజా సంఘాలు, మీడియా దృష్టికి రావడంతో హుటా హుటిన ఆస్పత్రిలోకి వెళ్లారు. అక్కడ పరిస్థితి చూసిన మీడియా ప్రతినిధులు వీడియో రికార్డు చేసారు. ఇది గమనించిన భద్రత పోలీసులు అక్కడికి హడావిడిగా వచ్చి మీడియా ప్రతినిధులను అడ్డుకున్నారు. అరుబయట షెడ్డులో ఉన్న వృద్ధురాలు వీడియో తీయకుండా అడ్డుకోవడమే కాకుండా చేయి చేసుకునే అంత పని చేసారు. మీరు అనుమతి తీసుకున్నారా.? ఎవరు అనుమతి ఇచ్చారు.? మీరు ఎలాంటి వీడియో తియ్యరాదు అంటు అడ్డుకున్నారు. అయితే అప్పటికే మీడియా ద్వారా అసలు విషయం బయటకు పొక్కడంతో ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి స్పందించారు. స్వయంగా ఆసుపత్రికి వెళ్లి విచారణ జరిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆంక్షలు ఎందుకు.?**

నిత్యం వైద్య సేవల కోసం వెళ్లే రోగుల మధ్యన భద్రత పేరుతో జిజిహెచ్ లో పోలీసుల హంగామాకు అంతు లేకుండా పోతుంది. ఏ చిన్న సమస్య వచ్చిన పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది తీరు విస్మయానికి గురి చేస్తుంది. చివరకు ఏ కావరేజికి వెళ్లిన మీడియా పై చిందులు తొక్కడం, కెమెరా లాక్కునే ప్రయత్నాలు చేయడం గమనార్హం. అయితే ఇదంతా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలతోనే జరుగుతుందనే చెపుతున్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన సూపరింటెండెంట్ సైతం ఆసుపత్రి పాలనపై పట్టుకోల్పోయారానే ఆరోపణలు ఉన్నాయి.

# సలాబత్ పూర్ రవాణా శాఖకార్యాలయం పై ఏసీబీ దాడులు

**- ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులను అదుపులోకి...?**
**- నగదు స్వాధీనం ఇద్దరి అధికారులపై విచారణ..?**



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 26.** తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతమైన జుక్కల్ నియోజకవర్గం, మద్నూర్ శివారులో ని చెక్ పోస్ట్ లో ఏసీబీ డిఎస్పి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. ఎసిబి డిఎస్పి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సలబత్పూర్ రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేశారు. లారీల వద్ద నుంచి అక్రమంగా 92,000/- వసూలు చేసినట్లు ఏసీబీ అధికారుల విచారణలో తేలింది. దీంట్లో ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.రవాణా శాఖ అధికారులు విచారణ జరుపుతున్నారు. అంతర్ రాష్ట్ర రవాణా శాఖ కార్యాలయంలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు, ఏసీబీ డిఎస్పి రాజశేఖర్ గౌడ్ చెక్ పోస్ట్ పై ఆకస్మిక మెరుపు దాడి నిర్వహించారు.రవాణా శాఖకు సంబంధం లేని ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు.ఆ ఇద్దరు వ్యక్తుల చేత వాహనాలలో డబ్బులు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు ఏసీబీ అధికారుల విచారణలో వెల్లడైంది. ఇంకా రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఇద్దరు అధికారులు ఉండి కూడా వారు కాసులకు కక్కుర్తి పడి, అక్రమ వసూళ్లు చేస్తున్నారు. ఇద్దరి అధికారులపై కూడా వేటు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ రవాణా శాఖ కార్యాలయం పై నిఘా పెట్టారు. గురువారం తెల్లవారుజామున పక్క సమాచారం మేరకు ఏసిబి అధికారులు రవాణా శాఖ కార్యాలయం పై మెరుపు దాడులు చేశారు. పూర్తి సమాచారం త్వరలో వెల్లడిస్తామని ఎసిబి డిఎస్పి శేఖర్ గౌడ్ వెల్లడించారు.

## దాడిని ఖండించిన పిఆర్‌టియు

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి



**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూన్ 26.** విద్యార్థిని తండ్రి దాడి చేసిన ఉపాధ్యాయుడు బాలకృష్ణను పిఆర్టియు నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా పఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లా కామారెడ్డి పట్టణంలోని హనుమాన్ మందిర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఎస్జిటి ఉపాధ్యాయులు బాలకృష్ణ పై విద్యార్థిని తండ్రి దాడి చేయడం హేయమైన చర్య అని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతంగా తీర్చిదిద్దే ఉ పాధ్యాయులపై చేయి చేసుకోవడం మూరNత్వం అని అన్నారు. సంఘం ఎల్లప్పుడూ ఉ పాధ్యాయులకు అండగా ఉంటుందని విధి నిర్వహణలో ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వారికి పిఆర్టియు అండగా ఉ ంటుందన్నారు. పరామర్శించిన వారిలో కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అసిస్టెంట్ అధ్యక్షులు గోవర్ధన్, సుధాకర్, బిల్య, విష్ణువర్ధన్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు రమణ, హన్మండ్లు, రాజు, సంతోష్ కుమార్, స్వామి, రాజిరెడ్డి, కృష్ణారావు, శ్రీనివాస్, అంతయ్య జిల్లా బాధ్యులు శ్రీకాంత్, రజనీకాంత్ గౌడ్, పారు, దామోదర్, రమేష్ లు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**- టియుసిఐ రాష్ట్ర నాయకులు రమేష్**




**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూన్ 26.** గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్నటువంటి గ్రామ పంచాయతీ వర్కర్ల జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం టి యు సి ఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టి యు సి ఐ రాష్ట్ర నాయకులు ఆర్ రమేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్ల జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు పెంచి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల జీతాలు ఇవ్వాలని జీవో నెంబర్ 51 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్నరు. ప్రభుత్వం దగ్గర నమోదైనది 5400 మంది నమోదు కాని సుమారు 13 వేల మంది ఉ న్నారన్నారు. వారి సమస్యలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్తు ఆందోళనలకు దారి తీయకుండా ఉండాలి అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం 15,600, 19,500, 2,250 చొప్పున మూడు కేటగిరీలుగా జీతాలు పెంచాలని 51వ జీవోలు రద్దు చేయాలని రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లో జీతాలు వేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇన్సూరెన్స్ గ్రాటివిటీ, డ్యూటీ చట్టాలు అమలు చేయాలని, కార్మికుల సంఖ్యను పెంచాలని, మురికి పనులు చేస్తున్న వర్కర్లకు ప్రతినెల శానిటేషన్ వస్తువులు ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, జిల్లా పంచాయతీరాజ్ శాఖ ను డిమాండ్ చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉ పాధ్యక్షులు జయ ప్రకాష్, గ్రామపంచాయతీ వర్కర్లు కే రాజు, కే రమేష్, ఆర్ నరసింహులు, సిహెచ్ గంగరాజు, పి రాజు, శ్యామల, ఓ రాజు,లి ంగం తదితరులు పాల్గొన్నారు.

# నాగుల్ గావ్ పంచాయతీ పైన విచారణ వేగవంతం చేయాలి



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 26:** కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఆధ్వర్యంలో గత సంవత్సరం నిర్వహించిన రికార్డుల తనిఖీల్లో బాగంగా పూర్తి రిపోర్ట్ తయారు చేసి డిసెంబర్ నెలలో 11వ తారీఖు న కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది. పూర్తి సాక్ష్యాలతో రిపోర్ట్ తయారు చేసి ఫిర్యాదు చేసి దాదాపు 5 నెలలు గడుస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అలాగే ఈ ఫిర్యాదు పైన విచారణ నత్త నడకన సాగడంతో కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సౌత్ జోన్ ఇంచార్జ్ కరీముద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున సభ్యులు అందరూ కలిసి కలెక్టర్ని కలవడం జరిగింది. వీలైనంత మటుకు ఇట్టి ఫిర్యాదు విషయంలో తొందరగా విచారణ చేపట్టి లోపాలను సరిదిద్దాలని కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సభ్యులు కోరారు. కలెక్టర్ తో సహా జిల్లా పంచాయతీ అధికారి కలిసి ఇట్టి విషయంలో త్వరగా విచారణ చేపట్టాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ కామారెడ్డి శాఖ వారు కోరారు కరీమోద్దీన్ మాట్లాడుతూ అన్ని సాక్ష్యలతో ఫిర్యాదు చేసి దాదాపు 6 నెలలు కావస్తున్న ఇంకా విచారణ దశలో ఉంది అని డి యల్ పి ఓ చెప్పడం పట్ల అసహనం వ్యక్తం చేసారు. ప్రజల కోసం పోరాడే స్వచ్ఛంద సంస్థ అన్ని సాక్ష్యలతో ఫిర్యాదు చేసిన ఇంతలా ఆలస్యం అవుతే సామాన్య జనాల పరిస్థితి ఎలా అని మీడియా ముఖంగా తెలియజేసారు. దేశానికి గ్రామలే పట్టుకొమ్మలు కానీ గ్రామ స్థాయిలోనే ఎక్కువగా అవినీతి జరుగుతుంది అని అక్కడే అవినీతిని కట్టడి చేస్తే అభివృద్ధి తొందరగా అవుతుంది అని అభిప్రాయం వ్యక్తం చేసారు. ఇట్టి ఫిర్యాదు విషయంలో ఆలస్యం చేస్తే పంచాయతీ రాజ్ కమీషనర్ గారికి, పంచాయతీ రాజ్ మంత్రి వర్యులకి త్వరలోనే పిర్యాదు చేస్తాం అని మీడియా ముఖంగా తెలియ జేశారుఅలాగే కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ అధ్యర్యంలో ఎన్నో రకాల కార్యక్రమాలు చేసాం అని అలాగే ముందుకు సాగుతాం అని మా సంస్థ ద్వారా పోరాటం చేయడానికి పెద్ద ఎత్తున సభ్యులు వస్తున్నారని కొత్తగా వచ్చిన సభ్యులకి ఐడి కార్డు లను అందజేశారుఇట్టి కార్యక్రమంలో సౌత్ జోన్ ఇంచార్జ్ కరీముద్దీన్, జిల్లా ఇన్చార్జ్ శ్రావణ్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాస్కరరావు, సిసిఆర్ సభ్యులు వసంత్ జాదవ్, రామకృష్ణ, సాయన్న, రాజు, బాలరాజు పాల్గొనడం జరిగింది.

## యువత డ్రగ్స్‌కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుంది

- ఎస్సై మహమ్మద్ గౌస్







కొల్చారం జూన్ 26 ( ప్రజాజ్యోతి ) యువత మత్తు పదార్థాలకు బానిసైతే భవిష్యత్తులో ఏమి సాధించలేరని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ స్పష్టం చేశారు గురువారం నాడు అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ నుండి జూనియర్ కళాశాల, గిరిజన సాంఘిక సంక్షేమ శాఖ బాలికల తో మెదక్ హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి విద్యార్థులు అవగాహన కల్పించారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత చెడు అలవాట్లవైపు ఆకర్షితులయితే వచ్చే అనర్థాలతో కుటుంబంలో మన తల్లిదండ్రులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు నేటి యువత రేపటి భావి భారత పౌరులని కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులయితే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. కావున గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలన్నారు. యువత డ్రగ్స్ తో పాటు గుట్కా గంజాయి మాదకద్రవ్యాలు సిగరెట్ వంటి చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు సుధాకర్, లక్ష్మీరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, పిసిలు శంకర్ రావు జాదవ్, రాజు, ప్రవీణ్, నవీన్, ఆంజనేయులు,కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు, భాలికలు పాల్గొన్నారు.

## పేదల కోసమే మోడీ ప్రభుత్వం కృషి

- జిల్లా అధ్యక్షులు వాల్దాష్ రాధా మల్లేష్ గౌడ్





కొల్చారం జూన్ 26: ( ప్రజాజ్యోతి) గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వాటిని అమలుపరిచిన ఘనత భాజాపా దేనని జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ తెలిపారు. గురువారం మండలం లోని యెనగండ్ల లో శక్తి కేంద్ర ఇంచార్జ్ శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి రచ్చబండ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధి పనులు ఎల్ఈడి వీధి లైట్లు, స్మశాన వాటికలు, డంపింగ్ యాడ్ ,సీసీ రోడ్లు గ్రామాలలో స్వచ్ఛభారత్, ఉచిత రేషన్ బియ్యం ,ఇలా ఎన్నో కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బిజెపి అధ్యక్షుడు ఘనపూర్ హరీష్, మండల ఉపాధ్యక్షులు వెంకట్ యాదవ్ , మండల కార్యదర్శి నాగరాజు ,మాజీ ఉపాధ్యక్షులు పుట్టి ప్రకాష్ మండల సీనియర్ నాయకులు నగేష్ గౌడ్ మల్లేష్ యాదవ్, ఒగ్గు మహేష్ యాదవ్ , కొరబోయిన బోయిన సత్యనారాయణ ముదిరాజ్, ఎనగండ్ల బూత్ అధ్యక్షులు మంగలి లింగం నాయి, విట్టల్, గురుకుల భాగయ్య ,దేశ బోయిన దాస్, చాకలి మల్లేష్ హనుమంతు గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలి
- యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి
- చెడు అలవాట్ల వైపు ఆలోచన వస్తే తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- డ్రగ్స్ వాడము, ఇతరులను వాడనీయము సమాచారం తెలిస్తే 1908 సమాచారం ఇవ్వాలి - జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు







మెదక్ జూన్ 26: ( ప్రజాజ్యోతి) అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు లు జెండా ఊపి ప్రారంభించారు. డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హితవు పలికారు. గురువారం జిల్లా సంక్షేమ శాఖ, పోలీస్, మాదకద్రవ్యాల నిర్మూలన శాఖ సమన్వయంతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ , సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి రుబీనా ఫాతిమా, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్ అండ్ బి ఈ.ఈ సర్దార్ సింగ్, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్, మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులుతో కలిసి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల (గ్రౌండ్స్) నుంచి రాందాస్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొనగా ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ఉత్సాహ భరితంగా కొనసాగింది.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని, మనం చెడు అలవాట్లకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని, ఇది గుర్తుంచుకొని యువత మెలగాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి మనమందరం పనిచేయాలని, డ్రగ్స్ నియంత్రణలో పోలీసు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు, పాఠశాల స్థాయి నుంచే డ్రగ్స్ పై అవగాహన పొందాలని తద్వారా డ్రగ్ రహిత సమాజాన్ని చూడగలుగు తామన్నారు.మత్తు పదార్థాలు సేవించడం వల్ల మనుషులు విచక్షణ కోల్పోయి అనేక నేరాలు చేస్తున్నారని , అనేక కేసులు మత్తు పదార్థాల వలన నమోదు అవుతున్నాయని తెలిపారు..నేటి యువతరం డ్రగ్స్ వాడడం, ఇతరులను వాడనీయం, అనే నానుడితో ముందుకు పోతూ మత్తు పదార్థాలు సేవించిన వారి వివరాలు తెలిస్తే 1908 సమాచారం అందించాలని , సైబర్ నేరాలు అరికట్టేందుకు (1930) సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా యువతకు పలు సూచనలు సలహాలు అందించారు.రాందాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.మత్తు పదార్థాలను దరిచేరనీయమని, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.డ్రగ్స్ ఫ్రీ సమాజం . విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ పై మత్తు పదార్థాల పట్ల విరక్తిని కలిగించేలా డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించి అవగాహన పరిచారు.డ్రగ్స్ వ్యతిరేక సంతకాల ప్రచారం, డ్రగ్స్ కు నో జీవితానికి ఎస్ అనే నినాదం ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకింది. తదనంతరం గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌బిటి తెలుగు పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

జగదేవపూర్: జూన్ 26(ప్రజాజ్యోతి) జగదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న హెచ్ బి టి తెలుగు పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కాట స్లీవరాజు తెలిపారు. అర్హత(ఎం.ఎ.బీఈడీ,టిపిటి, టెట్)కలిగిన అభ్యర్థులు ఈ నెల28వ తేదీ ఉదయం 10 గంటలకు అప్లికేషన్, ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆదర్శ పాఠశాలలో సంప్రదించగలరు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



హవెలిఘనపూర్ , జూన్ 26 : ( ప్రజాజ్యోతి ) మండలంలోని వాడి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గుమ్మల.లింగ రెడ్డి, రాజేందర్ రెడ్డి తండ్రి గుమ్మల. విట్టల్ రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు.ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి గురువారం వాడి గ్రామానికి చేరుకొని గుమ్మల. లింగ రెడ్డి, రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.వీరివెంట మాజీ సర్పంచ్ లు యామి రెడ్డి,సుభాష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బిక్షపతి రెడ్డి,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, నాయకులు సాయ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,హన్మంత్ రెడ్డి, రామచంద్ర రెడ్డి,మ్యాకల.సాయిలు, కృష్ణ గౌడ్,మధు, సాయి రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య.. ఆధునిక వసతులు..

- పరిశ్రమల సహకారంతో పాఠశాలలకు నూతన భవనాలు - పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ముత్తంగి డిఎన్ కాలనీలో రెండు కోట్ల 50 లక్షలు రూపాయలతో నిర్మించిన ఎంపిపిఎస్ పాఠశాల భవనం ప్రారంభం





పటాన్ చెరు/ప్రజాజ్యోతి విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను ఆధునికరించడంతోపాటు.. నాణ్యమైన విద్యను అందిస్తూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. విద్యారంగంలో చేపడుతున్న మార్పుల మూలంగా ప్రభుత్వ పాఠశాలలలో అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. నేటి తరం తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నెలకొని ఉన్న అభిప్రాయాన్ని మార్చుకోవాల్సిన పరిస్థితులు కల్పించామని తెలిపారు.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి దత్తాత్రేయ నగర్ కాలనీలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో రెండు కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో అధిక శాతం నిరుపేద మధ్య తరగతి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. వారందరికీ కార్పోరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో ఆధునిక వసతులతో నూతన పాఠశాల భవనాలను నిర్మించడంతోపాటు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.. నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు లో కేజీ నుండి పీజీ వరకు అన్ని వసతులతో ప్రభుత్వ విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చిత్తశుద్ధితో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఫలితాలు రాబట్టాలని కోరారు. నియోజకవర్గంలో నూతన పాఠశాలల భవనాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న గ్లాండ్ ఫార్మ పరిశ్రమ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సి ఎస్ ఆర్ హెడ్ రఘురామన్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీలు స్వప్న శ్రీనివాస్, ప్రభాకర్, పిఎసిఎస్ చైర్మన్ లు పాండు, బిక్షపతి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, దశరథ రెడ్డి, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, డిఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, నాయకులు మేరాజ్ ఖాన్, రామకృష్ణ, అంజాద్, ఆబేద్, పరిశ్రమ ప్రతినిధులు సుజాత, చైతన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

## తరగతి బోధనను పరిశీలించిన ఎంఈవో నాగారం శ్రీనివాస్



సిర్గాపూర్ జూన్ 26(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ ఎంపీపీఎస్ పాఠశాలను గురువారం నాడు ఎంఈవో నాగారం శ్రీనివాస్ సందర్శించారు. ఎంపీపీఎస్ పాఠశాలలో ఐదు గురు ఉపాధ్యాయులు, 112 మంది విద్యార్థులు ఉండగా 70 మంది హాజరైయ్యారు. ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు బన్సీ లాల్ ఒకటవ తరగతి గణిత బోధన చేస్తున్న తరగతి గదిని ఎంఈవో పరిశీలించారు. విద్యార్థులకు చక్కటి అర్థవంతమైన రీతిలో గళ్ళు గీసి అందులో అంకెలు నింపి వాటి స్థానాలు గుర్తించేలా సహకరిస్తూ సంఖ్యా భావాలను కల్పించారు. విద్యార్థులందరూ చక్కగా పాల్గొన్నారు. విద్యార్థుల యొక్క డౌట్లకు వివరణ ఇచ్చారు. విద్యార్థులకు చక్కటి అర్థవంతమైన రీతిలో గళ్ళు గీసి అందులో అంకెలు నింపి వాటి స్థానాలు గుర్తించేలా సహకరిస్తూ సంఖ్యా భావాలను కల్పించారు. విద్యార్థులందరూ చక్కగా పాల్గొన్నారు. విద్యార్థుల యొక్క డౌట్లకు వివరణ ఇచ్చారు. మొత్తానికి బోధన చక్కగా సులభతరహాలో చిన్న పిల్లలకు అర్థం అయ్యే రీతిలో బోధన చేశారు. ఇందులో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయబృందం శోభ, బస్వరాజ్, రాజు, మల్లేశం లు ఉన్నారు.

## మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలి

- విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- మండల విద్యాధికారి యాదగిరి - ప్రధానోపాధ్యాయులు సాంబయ్య





వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 26 వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి యాదగిరి మాట్లాడుతూ గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల భవిష్యత్తు నాశనం అవుతుందని దీనిని అంతమొందించాలని, మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థితులు పొందాలని ఆయన తెలియజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తు నాశనం అవుతుందని, విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలని, మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు పొందాలని ఆయన అన్నారు. మాదకద్రవ్యాలు యువత జీవితాలు నాశనం చేస్తుందని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టడానికి బాధ్యత చేపట్టాలని, ఐసిడిఎస్ సూపర్ వైజర్ వరలక్ష్మి తెలిపారు. అనంతరం విద్యార్థులచేత మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి ఉపాధ్యాయులు మంగేశ్వరి, దేవలత, గౌసియా బేగం, దుర్గ, నాగమణి మరియు పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, నర్సింహా రెడ్డి, చార్లెస్,జయసుధ శైలజ, అర్చన,నవనీత, సునీత, పద్మజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంతకోటి పుణ్య ఫలాలను అందించేదే ఆషాడమాసం

- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

నేటి నుండి ఆషాఢ మాసం ప్రారంభం

గజ్వేల్ ప్రజాజ్యోతి జూన్ 26 : చాంద్రమానం ప్రకారం ఆషాఢమాసం సంవత్సరంలో నాల్గవ మాసం. చంద్రుడు పూర్ణిమ రోజున పూర్వాషాఢ, ఉత్తరాషాఢ నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండటంవల్ల ఈ మాసానికి ఆషాడం అని పేరు వచ్చిందన్నారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా రామకోటి కార్యాలయంలో మాట్లాడుతూ ఆధ్యాత్మిక పరంగా చూస్తే ఆషాఢం అనంతకోటి పుణ్య ఫలితాలను అందించే మాసంగా పేరొందిందన్నారు. ఈ మాసం అమ్మ ఆరాధనకు శ్రేష్ఠమైనదన్నారు. గోల్కొండ కోటలోని జగదాంబ ఆలయంలో గురువారం మొదటి బోనాల వేడుకలు ఆరంభమౌతాయి. ఘటం ఎదుర్కోళ్లతో సంబరాలకు శ్రీకారం చుడతారన్నారు. %ఎ%తెలంగాణ ప్రాంతంలో బోనాల జాతరను ఘనంగా జరుపుతారు. దీనినే 'బోనాల పండుగ', 'ఆషాఢ జాతర'గా పిలుస్తారు. దక్షిణాయనంలోనే పండుగలు ఎక్కువ. తొలి ఏకాదశి, చాతుర్మాసదీక్ష, గురుపూర్ణిమ, దక్షిణాన ప్రవేశం వంటి ఎన్నో విశేషాలకు నెలవు ఈ ఆషాఢమాసం అన్నారు. మనం కూడా ఆచారాలు పాటిద్దాం. పూజాఫలం పొందుదాం అన్నారు.




## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో... రిజర్వేషన్ పితామహుడు రాజశ్రీ ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి



**పరిగి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణం పాల శీతలికరణ కేంద్రంలో గురువారం ప్రజా సంఘాల అధ్వర్యంలో ఛత్రపతి సాహు మహారాజ్ 151 వ జయంతిని ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ మహారాష్ట్ర లోని కొల్లాహపూర్ సంస్థానంలో 26 జూన్ 1874 న జన్మించారని, తన సంస్థనంలో మొట్టమొదట ఘనతంత్ర ప్రజాస్వామిక ప్రాతినిధ్య భాగస్వామ్యానికి చట్టం చేసిన మహానుభావుడు సాహు మహారాజ్ అని అన్నారు. 1902 జులై 26 న దేశంలో మొదటి సారిగా 50% శాతం రిజర్వేషన్ అమలు చేసి సామజిక చరిత్ర సృష్టించారని, అప్పటికే దేశంలో మనువాద బ్రాహ్మణ రాజ్యాంగం ములనివాసి బహుజనులకు విద్య ఉద్యోగంలో భాగస్వమ్యం నిరకరించింది కానీ సాహు మహారాజ్ మాత్రం తన రాజ్యంలో కొల్లాహపూర్ సంస్థానంలో అన్ని సామజిక పిడిత కులాలకు జనాభా ఆధారంగా సమాన హక్కులు అధికారాలు కల్పించారు అని తెలిపారు. మైనారిటీ లకు కూడా వారి జనాభా అనుసారం వారికీ ఛత్రపతి సాహుమహారాజ్ హక్కులు కల్పించారు. యువత మహనీయుల ఆశయాల సాధన వైపు అడుగులు వెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, వ్యవసాయ కార్మిక సంగం జిల్లా ఉపాధ్యక్షులు సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పి. రఘురామ్, రాంచందర్, బాలు, బాలరాజ్, మాణిక్యం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి లే లీడర్‌గ ఏసుదాస్ నియామకం

– శుభాకాంక్షలు చెప్పిన సంఘ పెద్దలు



**తాండూరు జూన్ 26 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మెథడిస్ట్ సెంటర్ చర్చి డెలిగేట్ల ప్రత్యేక సమావేశంలో లే లీడర్ ఎన్నికలు జరిగాయి. ఇది ఎన్నికలను తాండూర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డిఎస్ రేవ, కోట్రిక జనార్ధన్ , కార్యదర్శి ఏసురత్నం ఆధ్వర్యంలో నిర్వహించారు. లే లీడర్ ఎన్నికలలో నలుగురు అభ్యర్థులు యేసుదాస్, లాలప్ప, స్వరాజ్, దినకర్ పోటీ చేయగా ఎంపిక కోసం ఓటింగ్ నిర్వహించారు. 13 మంది డెలిగేట్లు, 21 మంది పాస్టర్లు, సంఘ పెద్దలు, డిఎస్ జనార్ధన్ కార్యదర్శి ఏసురత్నం ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో యేసుదాస్ కు 11 ఓట్లు, స్వరాజ్ కు 10 ఓట్లు, లాలప్పకు 8, దినకరకు మూడు ఓట్లు పోలయ్యాయి. దీంతో ఏసుదాసు లేలేడారుగా ఎంపిక అయినట్లు సంఘ పెద్దల సమక్షంలో అధికారికంగా ప్రకటించారు. అనంతరం పలువురు సంఘ పెద్దలు పాస్టర్లు ఎంపికైన ఏసుదాసును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో సంఘ పెద్దలు మాణిక్ రావ్,జయరాజ్, హైదరాబాద్ డెలిగేట్స్ శ్రీనివాస్,రవి, పురుషోత్తం, తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాలతో ఎన్నో అనార్ధాలు

– అంతర్జాతీయ మాదకద్ర వేల వ్యతిరేక దినోత్సవం

– పట్టణంలో అవగాహన ర్యాలీ తీసిన పోలీసులు



**తాండూర్, జూన్ 26 ప్రజాజ్యోతి :** మాదకద్రవేల వినియోగంతో ఎన్నో అనర్ధాలకు గురికాక తప్పదని తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ హెచ్చరించారు. గురువారం రోజు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని తాండూరు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుండి ఇందిర చౌక్ వరకు డీస్పీ బాలకృష్ణారెడ్డి, తాండూర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ నేత్రత్వంలో వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థుల తో ర్యాలీ నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువకులు మాదకద్రవ్యాలకు అలవాటు పడితే అనారోగ్య సమస్యలతో పాటు ఎన్నో అనర్ధాలు ఏర్పడతాయని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు పోలీసులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు వెంటనే నిధులు మంజూరు చేయాలి

– జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్‌కు వినతి పత్రం
ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, జూన్ 26 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు వెంటనే నిధులను మంజూరు చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిసి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడానికి నిధులు కావాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం లో సమస్యలపై పరిష్కారమే ధ్యేయంగా స్థానిక కార్పొరేటర్లు తో కలిసి గత నెల రోజులుగా నియోజకవర్గం లోని అన్ని డివిజన్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్లతో కలిసి పాదయాత్ర చేశారు. దానిలో ప్రధానంగా కాలనీలలోని సమస్యలను మంచినీటి సమస్యలను స్థానికులను, అసోసియేషన్ సభ్యులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రతి డివిజన్ లో రోడ్ల, డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సమస్యలు ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతి పత్రం అందచేశారు. కూకట్ పల్లి సర్కిల్ రూ.1059 .30 లక్షల నిధులు %ఇ% మూసాపేట్ సర్కిల్ రూ.3490 . 50 లక్షల నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను కోరారు.

# ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన పరిగి తహసీల్దార్

### ఆనందరావును వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నిరసన

**పరిగి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలం, రంగం పల్లి గ్రామానికి చెందిన 1-00 ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన, అదే గ్రామంలో 20-23 ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమార్కులకు కట్టబెట్టి, గోవిందాపూర్ గ్రామం రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 52 లో 16-00 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసి, అక్రమ మట్టి వ్యాపారస్తలతో కుమ్మకై మట్టి వ్యాపారం చేస్తున్న పరిగి తహసీల్దార్ ఆనంద్ రావు ను వెంటనే సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చెయ్యాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గురువారం పరిగి పట్టణంలో డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చెశారు. ఈ సందర్బంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.వెంకటయ్య, ఎల్‌హెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, కెవిపిఎస్ మండల నాయకులు రాంచంద్రయ్య మాట్లాడతూ పరిగి మండలం, రంగంపల్లి గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 146 మొత్తం విస్తీర్ణం :4-17ఎకరాలు కలదు. ఈ భూమి ఖారేజ్ ఖాతా (సర్కారి) భూమి కొంతమంది పేదలు ఖాస్తులో ఉండగా వారిని జీవనదారం కొరకు కొందరికి పాసుబుక్కులు ఇచ్చారు. ఇట్టి భూమి అమ్మడం కొనడం నేరం, కాని మన పరిగి తహసీల్దార్ ఆనంద్ రావు మాత్రం డబ్బులకు ఆశపడి ప్రభుత్వ భూమిని తేది :09.09.2024 నాడు వేరే వ్యక్తులకు 146/ఈ /2 లో 1-00 ఎకరం రిజిస్ట్రేషన్ చేశారని అన్నారు. ఈ భూమి మళ్ళీ వేరే వ్యక్తులకు అమ్మడానికి స్లాట్ బుక్ చేసి, వేరే వ్యక్తులకు అమ్మడానికి ప్రయత్నించగా ఆ భూమి ప్రభుత్వ భూమి అని ఇది రిజిస్ట్రేషన్ చెయ్యడానికి విలులేదు అని అధికారులు చెప్పారని అన్నారు. ఈ విషయం ఇతరులను ఆశ్రహించగా ఈ అక్రమ రిజిస్ట్రేషన్ బండారం బయటపడిందని, పహాని రికార్డ్ లో ఈ భూమి స్వబావం 1954-55(ఖస్రా), 1955-56(చసాల) ఖరీజఖాతా (సర్కారి) భూమిని పేర్కొనబడినదని అనగా ఇది ప్రభుత్వ భూమి ఈ భూమిని రిజిస్ట్రేషన్ చెయ్యడం చట్టావిరుద్ధం, కాని ఆనంద్ రావుకు మాత్రం చట్టాలను తుంగలో తొక్కి చుట్టాలుగా మార్చుకుంటారని ఆరోపించారు. రంగం పల్లి గ్రామంలో సర్వే నెంబర్ 256 విస్తీర్ణం:20-23 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమి కలదని, ఈ భూమిలో 15 నెలలుగా చదును చేస్తూ చెట్లు, గుట్టను చదును చేస్తన్న తహసీల్దార్ ఆనంద్ రావు ప్రతి నెల అక్రమార్కుల నుండి లక్షల రూపాయలు లంచం తీసుకొని ప్రభుత్వ సీలింగ్ భూమిని అక్రమార్కుల చేతిలో పెట్టారని అన్నారు. పర్యావరణన్ని నాశనం కావాడానికి ప్రోత్సహించారని అన్నారు.

గోవిందా పూర్ రెవెన్యూ పరిది లోని సర్వే నెంబర్ 52 లో 16 ఎకరాలు సీలింగ్ భూమిని లక్షల రూపాలు తీసుకొని అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని, పరిగి మండలంలో అక్రమ మట్టి వ్యాపారులతో కుమ్మకై రాత్రి, పగలు తేడా లేకుండా మట్టి దందా కొనసాగిస్తున్నారని, గతంలో దూద్యాల మండలంలో తహసీల్దార్ గా ఆనంద్ రావు పని చేసినప్పుడు గౌరారం గ్రామానికి చెందిన ఒక పట్టాదారుడు చనిపోతే అతని కుమారునికి విరసత్ చేయాల్సిన 1-17 గుంటల భూమి కుమారునికి విరసత్ చేయకుండా లక్షల రూపాయలు తీసుకొని వేరే వ్యక్తులకు పట్టా చేశారని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు కూడా పిర్యాదు చేసినట్లు తెలిపారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న తహసీల్దార్ ఆనంద్ రావు పై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక వికారాబాద్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సత్యయ్య, రఘురమ్, రాజేందర్, రమేష్, బాలరాజ్, బాలు, మాణిక్యం, ప్రశాంత్, శీను తదితరులు పాల్గొన్నారు..



# బద్రుకా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్‌గా డాక్టర్ ఎస్.అరుణాచలం నియామకం

**శేరిలింగంపల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లోని బద్రుకా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్,డాక్టర్ ఎస్.అరుణాచలంను కొత్త డీన్‌గా నియమించింది.సంస్థ పాలకమండలి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో విస్తృతంగా శోధించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. డాక్టర్ అరుణాచలానికి విద్యా రంగంలో, సంస్థాగతంగా దశాబ్దానికి పైగా అనుభవం ఉంది, ఈ నియామకానికి ముందు టెక్సాస్ టెక్ యూనివర్సిటీలో మార్కెటింగ్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఆయన విధులు నిర్వర్తించారు. గతంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (%ఐఔ%)లో ఫ్యాకల్టీ సభ్యుడిగా ఉన్నారు, అక్కడ బాధ్యతలు నిర్వర్తించిన కాలవ్యవధిలో మూడు "ప్రొఫెసర్ ఆఫ్ ది ఇయర్" అవార్డులతో తన ప్రత్యేకతను చాటుకున్నారు, అలానే సెంటర్ ఫర్ బిజినెస్ ఇన్నోవేషన్‌కు అకడమిక్ డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. అంతకుముందు ఆయన నిర్వర్తించిన విధుల్లో రీసెర్చ్ అపాయింట్‌మెంట్లు, ప్రముఖ జర్నల్స్‌లో సంపాదకీయులుగా వ్యవహరించడం, గోద్రేజ్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌తో సహా ప్రైవేట్ రంగంలో ఎగ్జిక్యూటివ్ స్థాయి పదవుల్లో పని చేయడం వంటివి ఉన్నాయి. ఆయన స్కాలర్‌షిప్ కాలవ్యవధిలో మార్కెటింగ్ స్ట్రాటజీ, ఇన్నోవేషన్, కన్జ్యూమర్ రీసెర్చ్ నిర్వహించడంతో పాటు,



జర్నల్ ఆఫ్ మార్కెటింగ్ రీసెర్చ్, జర్నల్ ఆఫ్ ది అకాడమీ ఆఫ్ మార్కెటింగ్ సైన్స్ వంటి ప్రచురణలు చేశారు.ఈ కొత్త బాధ్యతపై డాక్టర్ అరుణాచలం ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు బి ఎంఎస్ కేవలం మేనేజర్లను మాత్రమే కాకుండా, అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు,అలానే ప్రపంచ శక్తులను అర్థం చేసుకునే సంస్థాగత నాయకులను తీర్చిదిద్దే ఒక అరుదైన అవకాశాన్ని కల్పిస్తుంది. కొన్ని సంవత్సరాలుగా విద్యారంగం, పరిశ్రమలు, ప్రభుత్వ రంగ ఆవిష్కరణలు ఒకదానితో మరొకటి ముడిపడిన చోట్లలో పనిచేసే అవకాశం నాకు లభించింది. ఆ అనుభవాన్ని తరగతి గదిలోకి, అలానే దాన్ని దాటి తీసుకురావడానికి కృషి చేస్తాను,అంటే విద్యాపరంగా లోతైన పునాది, సంస్థాగత నిర్మాణంలో పనిచేసిన అనుభవం, బిఎస్ఎం %ఔఐఖ%లో విద్యా విధానాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్తారన్న నమ్మకం మాకు స్పష్టంగా కనిపించాయి. ఇన్నోవేషన్ సెంటర్ల నిర్మాణం,స్ట్రాటజీలో పరిశోధనలకు మార్గనిర్దేశం చేయడం, అన్ని ఖండాల్లోనూ బోధించడంలో ఆయనకి ఉన్న అనుభవం,మా అకడమిక్ ఫోకస్‌కు పదును పెట్టడానికి సహాయపడతాయని మేము నమ్ముతున్నాము అని పాలక మండలి చైర్మన్ డాక్టర్ అశోక్ అగర్వాల్ అన్నారు.ఈ కొత్త నియామకం గురించి మాజీ డీన్ డాక్టర్ ప్రభు అగర్వాల్ మాట్లాడుతూ బోధిస్తూ,మార్గనిర్దేశం చేస్తూ కు నా సేవలను కొనసాగిస్తున్నందుకు నాకు సంతోషంగా ఉంది. డాక్టర్ అరుణాచలానికి ప్రపంచ దృక్పథం, పరిశోధనా నాయకత్వం ఉన్నాయి,ఆ గొప్ప లక్షణాలు ఆయన్ని, భవిష్యత్తు అవసరాలకు సిద్ధమైన, ఏఐ-లిటరసీ ఉన్న విద్యార్థి సమూహాన్ని తీర్చిదిద్దడంలో మేము చేస్తున్న కృషికి,సరైన సమయంలో సరైన తోడుగా నిలవనున్నాయి అని అన్నారు.

# మాదకద్రవ్యాల పట్ల విద్యార్ధులు అప్రమత్తంగా ఉండాలి

### మెట్టు మండలం విద్యాశాఖ అధికారి నందిగామ జగదీశ్వర్



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 26 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాలు వద్దు జీవితం ముద్దు అనే కార్యక్రమాన్ని హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ సురేఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అబ్దుల్లాపూర్ మెట్టు మండల విద్యాశాఖ అధికారి నందిగామ జగదీశ్వర్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులతో సహా అధ్యాపక బృందం మాదకద్రవ్యాల మహమ్మారిని భారతదేశం సరిహద్దులు దాటేవరకు మాదకద్రవ్యాల నియంత్రణపై పోరాటం చేస్తామని ప్రతిన బూనారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి నందిగామ జగదీశ్వర్ మాట్లాడుతూ నేటి యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడదం సమాజానికి చాలా నష్టం కలిగిస్తుందని,ఒకప్పుడు పట్టణాలు నగరాలకి పరిమితమైన మత్తు పదార్థాల జాడియం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు పాకిందని,మత్తు పదార్థాలు రకరకాల రూపంలో కళాశాలలో పాఠశాలల విద్యార్థులకు చేరుతున్నాయి అన్నారు చేరుతున్నాయన్నారు.మద్యపానం ధూమపానంతో సరదాగా మొదలై అలవాటు క్రమంగా మాదకద్రవ్యాల వైపు విస్తరిస్తుందన్నారు.యుక్త వయసు పిల్లల్లో విపరీతమైన ఉత్సాహం ఉంటుందని పలు రకాల సాహసాలు చేయాలని వారి మనసు ఆరట పడుతుందని యుక్త వయసు పిల్లల్లో విపరీతమైన ఉత్సాహం ఉంటుందని పలు రకాల సాహసాలు చేయాలని వారి మనసు ఆరటపడుతుందని,ఆ ఉత్సాహం వారిని మత్తు పదార్థాల వైపు నడిపించే ప్రమాదం ఉందన్నారు.మత్తు పదార్థాలకు పొరపాటు పడ్డ విద్యార్థులు ఆరోగ్యాన్ని పోగొట్టుకొని ఆర్థికంగా ఇబ్బందులపాలై జీవితాన్ని నాశనం చేసుకుంటారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఒక కంట గమనిస్తూ ఉండాలన్నారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని ఒక్క రోజుతో వదిలివేయకుండా ప్రతి ఒక్కరూ దీనిని మహా యజ్ఞంల భావించి పోరాటం చేయాలన్నారు.అపరిచిత వ్యక్తులు ఇచ్చే తినుబండారాలు



చాక్లెట్స్ తినవద్దన్నారు.అనంతరం అరుణ సురేఖ మాట్లాడుతూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులను చేయాలని ఆశతో ఉంటారని,కొందరి చెడు స్నేహాల వల్ల మాదకద్రవ్యాలకు అలవాటు పడి జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేస్తున్నారన్నారు.మాదకద్రవ్యాల అలవాటు దేశ భవిష్యత్తును కుంగదీస్తుందన్నారు.ఈ సందర్భంగా స్కూల్ అధ్యాపక బృందం సభ్యులు డి.శ్రీదేవి,భాగ్యమ్మ,రామ్మోహన్ రెడ్డి,సతీష్ కిషన్,శ్రీనివాస్,మురళీకృష్ణ,శిరీష,అటెండర్ అన్వర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారి తమ స్కూలు గేటు లోపలికి అడుగు పెట్టకుండా తమ విద్యార్థినీ విద్యార్థులను కంటికి రెప్పల కాపాడుకుంటూ వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ - ప్రతిమ సింగ్



**ఎల్బీనగర్ ప్రజాజ్యోతి ప్రతినిధి :** వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతిమ సింగ్ ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల శాఖలను క్షుణంగా పరిశీలించి అనంతరం రికార్డులను పరిశీలించారు డయాలసిస్ మాతా శిశువుల కేంద్రాన్ని కూడా పరిశీలించినారు మందుల స్టాక్ పరిశీలనా చేసి వచ్చిన రోగులతో ముఖాముఖి మాట్లాడినారు చాలా చక్కటి వైద్యం అందుతుందా హాస్పటల్లో ఏమైనా అసౌకర్యాలు ఏర్పడుతున్నాయా అని ఆరా తీశారు వచ్చిన రోగులు అంతా సవ్యంగా ఉంది అనడంతో సంతోషం వ్యక్తం చేశారు సందర్శించారు అన్ని వివరాలను సూపర్డెంట్ డాక్టర్ నాగేందర్ జి జి హెచ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎమ్మార్వో ఆర్ఎంఓ జయమాల డాక్టర్ త్రివేణి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగమణి జూనియర్ డాక్టర్లు మరియు విద్యార్థులు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భారత్‌లోని కజకిస్తాన్ రాయబారితో నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ మర్యాదపూర్వక కలయిక

**శేరిలింగంపల్లి,జూన్ (ప్రజాజ్యోతి):** భారత్‌లో కజకిస్తాన్ రాయబారిగా ఇటీవల నియమితులైన అజమత్ యేస్కరాయేవ్ ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కజకిస్తాన్ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇటీవల అస్తానా (కజకిస్తాన్) పర్యటన వివరాలు తెలిపారు.అక్కడి సీనియర్ ప్రభుత్వ అధికారులతో జరిగిన సమావేశాలు, భారత్ – కజకిస్తాన్ మధ్య వాణిజ్యం, పర్యాటకం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి రంగాలలో ప్రత్యేకంగా తెలంగాణ – కజకిస్తాన్ మధ్య సంబంధాలపై తీసుకుంటున్న చర్యలను వివరించారు. హైదరాబాద్ – అల్మాటీ మధ్య ప్రత్యక్ష విమాన సేవలు ప్రారంభించాలని ప్రతిపాదించారు. దీని వల్ల రెండు దేశాల మధ్య విమాన రవాణా, ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు.కజకిస్తాన్ పౌరులకు హైదరాబాద్‌లోని ప్రపంచ స్థాయి వైద్య సేవలు, హాస్పిటల్స్ కు సులభంగా చేరుకునే వీలుండడం ద్వారా మెడికల్ టూరిజం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే ఇతర దేశాల రోగులు హైదరాబాద్ వైద్య సేవలపై విశ్వాసం కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ప్రత్యక్ష విమాన సౌకర్యం వల్ల ఎగుమతులు, దిగుమతుల సులభతరమవడంతో వాణిజ్య సంబంధాలు బలపడతాయన్నారు. తద్వారా ఆర్థిక వృద్ధి, వాణిజ్య సహకారానికి బలమైన ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. భారతీయ హాస్పిటల్స్, హోటళ్ళు, ఔషధ సంస్థలు, మౌలిక సదుపాయాల రంగంలో ఉన్న టెక్నాలజీ సంస్థలు కజకిస్తాన్‌లో తమ సేవలను విస్తరించేందుకు అవకాశం ఉందన్నారు.భారత్‌లోని మైనింగ్ సంస్థలు కజకిస్తాన్‌లో ఉన్న ఖనిజ వనరుల రంగంలో పెట్టుబడులు,భాగస్వామ్యం ఏర్పాటు చేసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. వీటి అమలుకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ కృషిని ప్రశంసిస్తూ సంబంధిత అధికారులతో చర్చలు జరిపే దశలో పూర్తి సహకారం అందిస్తానని రాయబారి హామీ ఇచ్చారు. భారత్ – కజకిస్తాన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు బలపరిచే దిశగా చేసిన కృషికి గుర్తింపుగా కజకిస్తాన్ రాయబారి అజమత్ యేస్కరాయేవ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కజకిస్తాన్ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌కు 'డిప్లొమాటిక్ ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం చేశారు. ఈ సమయంలో రాయభారిని హైదరాబాద్ పర్యటనకు ఆహ్వానించారు.

## రైతు భాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన పురేందర్ రెడ్డి బృందం



**కూకట్ పల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు రైతుబంధు రైతు భరోసా సంవత్సరానికి రూ.10,000 పెంచి 12 వేల రూపాయలు చొప్పున రైతులకు అందజేయడం అభినందనీయం అన్నారు. రైతులకు సరియైన సమయంలో రైతు బరోసా బ్యాంకులో జమచేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వరి నాట్లు వేసుకునే సమయానికి రైతుబంధు డబ్బులు సరైన సమయానికి వచ్చినందుకు తెలంగాణ రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి ప్రత్యేక అభినందనలు తెలిపామని అన్నారు. ఈ సందర్భంగా రైతు బిడ్డ పురందరెడ్డి మాట్లాడుతూ పాలమూరు ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ రైతులకు రైతుబంధు రైతు భరోసా అందజేయాలని కోరుచున్నామని, ఈ మేరకు పాలాభిషేకం కార్యక్రమంలో రైతు బిడ్డలు పురేందర్ రెడ్డి, ఆర్. రామచంద్ర రావు, సంజీవరెడ్డి పాల్గొని పాలాభిషేకం చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వి. తాండవ కృష్ణ, జి.ప్రసాద్, మూర్తి, లింగయ్య, లక్ష్మయ్య, వెంకటేశ్వరరావు, కిషోర్, పురుషోత్తం, భాస్కర్, నాగేశ్వరరావు, శ్రీను, చల్లారావు, సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు, వేణు, నరేందర్ రెడ్డి, రిత్విక్, రాఘవేందర్, రవికుమార్ షా తదితరులు పాల్గొని పాలాభిషేకం చేశారు.

## మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

జగిత్యాల టౌన్, జూన్ 26,(ప్రజాజ్యోతి)

ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక




శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ లు జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ పార్క్ నుంచి మినీ స్టేడియం వరకు ఈ ర్యాలీ కొనసాగించారు. విద్యార్థులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని "డ్రగ్స్ కు దూరంగా – భవిష్యత్తు వైపు ముందుకు" అనే నినాదాలతో సందేశం అందించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి, యాంటి డ్రగ్స్ సోల్జర్‌గా సంతకం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా, అవగాహనతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, నేటి సమాజంలో జరుగుతున్న అనేక నేరాలకు మత్తుపదార్థాల వినియోగమే మూల కారణమని చెప్పారు. "చెడు అలవాట్లు జీవితాన్ని నాశనం చేస్తాయి %-% మంచి అలవాట్లే ఉన్నతికి దారి తీస్తాయి" అని తెలిపారు. శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, డ్రగ్స్ నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలని, వారి స్వేచ్ఛను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును వెలుగు బాటలో నడిపించాలని సూచించారు. ప్రభుత్వం ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల, జూన్ 26,(ప్రజాజ్యోతి)

జగిత్యాల రూరల్ మండలం గొల్లపల్లె గ్రామంలో 20 లక్షల నిధులతో



నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి,అనంతరం మొక్కను నాటిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. గ్రామంలో మండల పరిషత్ నిధులు 2 లక్షలతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణానికి ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి,ఎమ్మార్వో శ్రీనివాస్,యంఈవో గాయత్రి,ఏఈ రాజమల్లయ్య, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి,సదాశివ రావు,బాల ముకుందం,మాజీ ఎంపిటిసి శంకర్ మాజీ సర్పంచ్ లు, నాయకులు,గ్రామస్తులు,మహిళలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్,జూన్26,ప్రజాజ్యోతి

జగిత్యాల రూరల్ మండలం లోని నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్లు ఇందిరమ్మ కాలనీలో పోచమ్మ బోనాల జాతర కార్యక్రమానికి హాజరై శుభా కాంక్షలు



తెలిపిన జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ . ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు జాన్,చేట్పల్లి సుధాకర్,అంకం సతీష్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, శరత్ రావు,ప్రవీణ్ రావు,కాలనీ అధ్యక్షులు స్వామి, కలీల్,విజయ, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన గంగపుత్రులు

జగిత్యాల్ టౌన్,జూన్ 26, (ప్రజాజ్యోతి)

గురువారం రోజున స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసి జగిత్యాల పట్టణంలో నూతనంగా సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తయినందువలన దానిని వినియోగంలోకి తీసుకురావాలని వినతి పత్రాన్ని సమర్పించిన గంగపుత్రులు అలాగే ప్రభుత్వ సూచనల మేరకు ఇందిరమ్మ ఇల్లు బిస్మిట్ లెవెల్ పూర్తి చేశారు కానీ దాన్ని రిజెక్ట్ చేసినందువలన ఎమ్మెల్యే కి సమస్య తెలిపి బెస్మిట్ లెవెల్ పూర్తి చేసిన వారికి సాంక్షన్ ఇప్పించాలి అని ఎమ్మెల్యే కి తమ సమస్యల గోడు



విన్నవించుకున్నారు. వీటిపై సర్వే చేసి వారికి అర్హులైన వారికి ఇవ్వాలి అని ఎమ్మెల్యే కి విన్నవిచ్చుకున్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుమ్మల అంజయ్య, మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా మాజీ డైరెక్టర్ జుంబర్తి శంకర్, కట్లకుంట శంకర్ ఆరుముల దేవేందర్, బింగి రాజేశం చిట్యాల నారాయణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

జగిత్యాల టౌన్, జూన్26, ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్.ఎస్.పి.సి) 2025 పోస్టర్ను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రకాష్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలిని పేర్కొన్నారు. ఈ పోటీని హరిత్ , ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదం తో పర్యావరణ సంరక్షణ అనే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయనీ, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారనీ చెప్పారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల విడుదల చేస్తామని తెలిపారు

పోటీ ఐదు విభాగాలలో..

1. 1వ తరగతి నుండి 5వ తరగతి,
2. 6వ తరగతి నుండి 8వ తరగతి
3. 9వ తరగతి నుండి 12వ తరగతి
4. డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు
5. ఇతరులు / సాధారణ పౌరులు

పోటీలో పాల్గొనడానికి ఎలాంటి



రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదు.
ఈకో మిత్ర
%ష్ట్రజూం://వషిఎఊఖ్తుఎ.ఖజూజూ/అంజూఎ/
%అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చు.
హిందీ, ఇంగ్లీష్ సహా అనేక భాషలలో క్విజ్ అందుబాటులో ఉంటుందనీ, మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న మీ సెల్ఫీని అప్లోడ్ చేయడం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి పాల్గొన్నందుకు ఈ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందనీ, ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ పోటీలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీ కె రాము ,బి. సి వెల్ఫేర్ అధికారి శ్రీమతి సునీత,జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మరియు జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులు

కరీంనగర్ బ్యూరో, జూన్ 26, (ప్రజాజ్యోతి)

ఫుట్బాల్ విశ్వ క్రీడని, ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేకత కల్గిన క్రీడగా ఖ్యాతిచెందినదని



ముఖ్యంగా ఈ క్రీడలో పాల్గొనడానికి యువకులు మరియు విద్యార్థులు ఆసక్తి చూపుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఫుట్బాల్ అతి పురాతనమైన క్రీడా అని తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శించడమే కాకుండా వాటిలో పాల్గొని పెంపొందించుకొని విజయవకాశాలను మెరుగుపరచుకోవాలని సూచించారు విద్యార్థుల్లో విశ్వాసం నింపడానికి, క్రీడల పట్ల దృష్టి మళ్లించడానికి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తూ వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో పెద్దపల్లి జిల్లాలోని అంతర్గాం గ్రామంలో గల ఫుట్బాల్ మైదానంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి అంతర్ జిల్లా బాలుర ఫుట్బాల్ చాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి కె. రిషిరెడ్డి, 9వ తరగతి, జి. హేమంత్ జాదవ్, 10వ తరగతి, సబ్-జూనియర్ విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా త్వరలో నిజామాబాద్ లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం చాలా హర్షదాయకమని తెలుపుతూ విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి రాష్ట్ర స్థాయిలోను అఖండ విజయాలను నమోదు చేసి జాతీయ స్థాయిలోను ప్రతిభ చాటి విజయం సాధించాలని ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాపంలా సింగరేణి నిర్ణయం

### రోడ్డున పడనున్న 6వేల కుటుంబాలు
### లారీల ద్వారానే బొగ్గు రవాణా చేయాలి
### లారీ అసోసియేషన్ రామగుండం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

గోదావరిఖని , జూన్ 26 (ప్రజా జ్యోతి)

బొగ్గు రవాణా పై సింగరేణి యాజమాన్యం తీసుకోనున్న నిర్ణయం లారీ యజమానులకు శాపం లా మారనున్నట్లు లారీ అసోసియేషన్ రామగుండం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా 40 ఏళ్ల నుంచి దాదాపు 30 లారీ సంఘాలు సింగరేణి సంబంధించిన బొగ్గును రవాణా చేస్తున్నాయని,ఈ లారీలపై ప్రత్యక్షంగా,పరోక్షంగా 6వేల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. సింగరేణి యాజమాన్యం వ్యాగన్ల ద్వారా బొగ్గు రవాణా చేసేందుకు నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయంతో 6వేలకు పైగా కుటుంబాలు రోడ్డున పడనున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇప్పటికే సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లామని త్వరలో కోల్బెల్టు ప్రాంత ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్తామని



వెల్లడించారు. ఇప్పటికైనా యాజమాన్యం గాని ప్రజాప్రతినిధులు గాని చొరవ తీసుకొని వ్యాగన్ల ద్వారా బొగ్గు రవాణా చేసే విధానాన్ని విరమించుకోవాలని లారీల ద్వారానే బొగ్గులు రవాణా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాము కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనలు చేపడతామని శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. విలేకరుల ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు బాబురావు,సీతయ్య,మేకల రవి,తిరుపతి,తరుణ్,వెంకటేష్,శ్రీధర్,గోపి పాల్గొన్నారు.

## జీవితాన్ని చీకట్లో మగ్గించవద్దు

### మత్తు పదార్థాలకు బానిస కావద్దు
### లక్ష్యాన్ని ఉద్దేశించుకుని ముందుకు సాగాలి

కరీంనగర్ బ్యూరో, జూన్ 26, (ప్రజాజ్యోతి)

మత్తు పదార్థాలకు బానిసలు మారి జీవితాన్ని చీకటి గదిలో ముగించవద్దని, యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆడిటోరియంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య, ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తున్న కొంతమంది విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడడం బాధాకరమని అన్నారు. కష్టపడి చదివి, ఎంతోమందితో పోటీపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, మంచి భవిష్యత్తు ఉన్న అలాంటి విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడటం శోచనీయమని అన్నారు. జీవితంలో ఎన్నో సమస్యలు,




ఒడిదుడుకులు వస్తాయని, ప్రతి సమస్యకు పరిష్కార మార్గం కూడా ఉంటుందని అన్నారు. డ్రగ్స్ బారిన పడటం వారి జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం కుటుంబాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. ఒకసారి మత్తు బారిన పడినవారు బయటపడడం తేలికైన విషయం కాదని, జీవితాన్ని నాశనం చేసే వరకు వదలదని అన్నారు. చెడు వ్యసనాలను, చెడు మార్గాలు చూపే స్నేహితులను తక్షణమే వదిలేయాలని సూచించారు. మంచి స్నేహితులతో, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సంతోషాన్ని పొందాలని సూచించారు. ధ్యానం, యోగా వంటివి అలవర్చుకోవాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిరోధానికి డ్రగ్ డిటెక్షన్ కిట్లను ఉపయోగించి తనిఖీలు చేస్తున్నామని అన్నారు. డక్స్ తీసుకున్నట్టు తెలిస్తే చట్టప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కళాశాల స్థాయిలో విద్యార్థులు ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటైన వారిలో మనసు, శరీరం ఆజ్ఞలో ఉండవని అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని పిల్లలను కాలేజీలకు పంపిస్తున్నారని, వారి ఆశలు వమ్ము చేయవద్దని తెలిపారు.
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులు మత్తుకు బానిస అవడం దారుణమైన విషయమని అన్నారు. డ్రగ్స్ అనర్థాలపై డి. ఎల్. ఎస్. ఏ ఆధ్వర్యంలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ ఇండియాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ అన్నారు.
సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ మాఫియాను ఉక్కు పాదంతో అణిచి వేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నివారణకు అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అనంతరం డ్రగ్స్ నిరోధానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ నిరోధంపై నిర్వహించిన పెయింటింగ్స్ పోటీల్లో విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. డ్రగ్స్ నిర్మూలన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సి. డబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, ఎన్. వై. కే కోఆర్డినేటర్ రాంబాబు, వైస్ ప్రిన్సిపల్ చేతన్ శర్మ, నషా ముక్త్ భారత్ కమిటీ మెంబర్ కేశవరెడ్డి, సూపరింటెండెంట్ వీరారెడ్డి పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు పరివర్తన ర్యాలీ

చొప్పదండి, జూన్ 26 ( ప్రజా జ్యోతి):

చొప్పదండిలో పోలీసుల ఆధ్వర్యంలో ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవం సందర్భంగా గురువారం పరివర్తన ర్యాలీ నిర్వహించారు. ప్రతి సంవత్సరం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం




(ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవం) జరుపుకుంటారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే ప్రభుత్వ నిబద్ధతకు కొనసాగింపుగా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు, యువకులు,రెవెన్యూ శాఖ, మండలపరిషత్ శాఖ,విద్యాశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. ఎస్ఐ నరేష్ రెడ్డి మాధక ద్రవ్యాల నియంత్రనకై విద్యార్థులతో,యువకులతో ప్రార్థనచేయించారు. విద్యార్థులు, యువకులు, చెడు వ్యసనాలకు దురంగా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలకు బానిస కాకుడదని ,మంచి ఆలోచనలతో,మంచి నడవడిక తో,జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమములో ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంఈఓ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బ్యాగులు పంపిణీ

చొప్పదండి ,జూన్ 26 (ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్థానికుడు ఉదారం శ్రీనివాస్ స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. తన కూతురు ఉదారం మాన్విత జ్ఞాపకార్థం స్కూలు బ్యాగులు అందిస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ప్రభుత్వం నుండి బుక్స్, స్కూల్ యూనిఫామ్ అందించడం జరుగుతుందనీ



తెలిపారు. గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు గ్రామస్తులు , పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఉదారం కనకచారి,బీసావేని రాజశేఖర్ గౌడ్,మెండే కొమురయ్య, ఇజ్జగిరి శ్రీనివాస్, కోట ప్రకాష్,ప్రభుత్వ టీచర్లు సదాశివ, మధు,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తిప్పరాజు రమేష్

సుల్తానాబాద్ జూన్ 26 (ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా వనపర్తి జిల్లా మీర్ పేట్ నుండి వచ్చిన తిప్పరాజు రమేష్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. మేనేజర్ సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందించి సంతకాలు సేకరించారు. గతంలో సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన మమ్మద్ నియాజ్ బదిలీపై వెళ్లడంతో మీర్ పేట్ నుండి వచ్చిన రమేష్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ, గతంలో మీరు పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో సానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి పదోన్నతి పై సుల్తానాబాద్ మున్సిపల్ లో కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మున్సిపల్ ప్రత్యేక అధికారిని అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ల సహకారంతో మున్సిపల్ లోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ కు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు



# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఏరిపారేస్తాం**
**ఎపి బ్రాండ్‌ను గత పాలకులు తుంగలో తొక్కారు**
**డ్రగ్స్, గంజాయి లేకుండా కఠిన చర్యలు**
**అడ్డొచ్చిన వారిని తొక్కేస్తూ ముందుకు వెళతాం**
**గుంటూరు మారథాన్‌లో సిఎం చంద్రబాబు నాయుడు**

గుంటూరు,జూన్ 26(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం



చంద్రబాబు పాల్గొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు నాశనం చేశారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నానని ఉద్ఘాటించారు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం.. వదిపెట్టమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గంజాయి ఎవరూ వాడినా వదిపెట్టమని.. లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని అన్నారు. మారితే మారండి.. మారకపోతే ఏపీలో ఉండే అర్హత లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గంజాయి నిర్మూలన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.. ప్రతిపక్షాలు కూడా ముందుకువచ్చి ప్రజల్లో చైతన్యం తేవాలని సీఎం చంద్రబాబు కోరారు. చైతన్యం తెచ్చి ఓట్లు కోరాలి తప్ప రాజకీయ లబ్ధి పొందుతామంటే కుదరదని తేల్చిచెప్పారు. ఈగల్ పేరుతో గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా దేగకన్ను వేశామని చెప్పుకొచ్చారు. 26 జిల్లాల్లో నార్కొటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈగల్ సెల్స్, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, స్కూళ్లలో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. మద్యం ఆదాయంలో 2 శాతాన్ని గంజాయి నిర్మూలనకు ఖర్చు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వం గంజాయి కట్టడిపై దృష్టి పెట్టలేదని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రగ్స్‌పై వ్యతిరేకంగా పోరాడితే గతంలో తెదేపా కార్యాలయంపై దాడి చేశారని మండిపడ్డారు. గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధాన్ని ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఎవరు అడ్డువచ్చినా తొక్కుకుంటూ పోతామన్నారు. యాంటీ నార్కొటిక్స్ డే సందర్భంగా గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. 'రాబోయే రోజుల్లో ముఠా కక్షలు వీల్లేదు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ తెదేపా. మతసామరస్యాన్ని కాపాడుతాం. విద్వేషాలు రెచ్చగొట్టేవారిని అణిచివేస్తాం. గంజాయి బ్యాచ్‌కు సహకరించిన వారికి రిగణపాలం చెబుతాం. గంజాయిని నిర్మూలించడం ప్రభుత్వం బాధ్యతే కాదు... అందరు కని చర్యలు తీసుకోవా. ప్రతిపక్షాలు కూడా ముందుకురావాలి. ప్రజల్ని మెప్పించి ఓట్లు వేయించుకోండి.. తప్పుడు పనులతో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశంలో మొత్తం గంజాయి సాగులో 50శాతం ఏపీ, ఒడిశా నుంచే పండించారు. నాడు ఈ కార్యకలాపాలకు విశాఖ కేంద్రంగా ఉండటం బాధ కలిగించిందని సీఎం అన్నారు. ' గంజాయికి బానిసలవ్వడం వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. గంజాయి వినియోగం వల్ల అసాంఘిక చర్యలకు పాల్పడుతూ జీవితం నాశనం చేసుకుంటున్నారు. మెడికల్ షాపుల్లోనూ మత్తుపదార్థాలు అమ్ముతున్నారు. 'ఈగల్ పేరుతో గంజాయిపై రాష్ట్ర వ్యాప్తంగా డేగ కన్ను ఉంటుంది. ఇప్పటికైనా మారకపోతే రాష్ట్రంలో ఉండేందుకు అర్హత లేదు. ఎవరైనా ఆడబిడ్డ జోలికి వస్తే.. అదే వారికి చివరి రోజు అవుతుంది. 26 జిల్లాల్లో నార్కొటిక్స్ సెల్స్ ఏర్పాటు చేశాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశాం. 1972కు మెసేజ్ పంపితే కాపాడే బాధ్యత తీసుకుంటాం. మద్యం ఆదాయంలో 2శాతం డ్రగ్స్ నిర్మూలనకు ఖర్చు చేస్తాం. రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో 56 డీఅడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. డ్రగ్స్ వ్యతిరేక ప్రచారానికి సినీనటులు కూడా ముందుకురావాలి. ప్రజా చైతన్యం కోసం కృషి చేయాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

**మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీని ప్రారంభించిన పోలీస్ కమిషనర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీలో మమత మెడికల్ కాలేజ్ , హార్వెస్ట్ కాలేజ్, ఎస్ ఆర్ %డ% జిజివిఎన్ ఆర్ ఐ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.మమత రోడ్డు లో గల టాటా మోటార్ సర్వీస్ సెంటర్ నుండి లకారం ట్యాంక్ బండ్ వరకు సాగిన ఈ ర్యాలీ ని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థల ) డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పోలీస్ కమిషనర్ జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి , యాంటి డ్రగ్స్ పోస్టర్ గా సైన్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ యువత పురోగతికి, భావి జీవితానికి అవరోధంగా నిలుస్తున్న మాదకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు.దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలై అనారోగ్యం పాలవుతూ బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా, ఎన్నో చట్ట



వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తూ తమ చేతులారా భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, దానికిసమే ముందుగానే మత్తు పదార్థాలను నిర్మూలించి యువతను మత్తు అనే మహమ్మారి నుండి కాపాడుకోవాలని సూచించారు.జిల్లాల్లో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలోని కళాశాలలో, పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో యాంటి డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని ఉ పాధ్యాయులకు, యాంటి డ్రగ్ కమిటీలకు, డయల్ 100,1908, పోలీస్ వారికి అందించాలని సూచించారు.అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ ..సరదా కోసం మొదలైన అలవాటు.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు. తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ అధికారి రాంగోపాల్ రెడ్డి , డాక్టర్ నీతిశ్, ఇన్స్‌పెక్టర్లు భానుప్రకాశ్, కరుణాకర్, స్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలిహో

నేలకొండపల్లి, జూన్ 26 ప్రజా జ్యోతి : నేలకొండపల్లి ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మి డిమాండ్



చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలపై ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగుల ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకొని మండల వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రారంభం కావడంతో ఆసుపత్రికి రోగుల తాకిడి పెరిగిందన్నారు. రోగుల అవసరాలకు తగినట్లుగా ఆసుపత్రిలో సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆసుపత్రిలో బాత్రూములు అపరిశు భ్రంగా ఉండడంతో ఆసుపత్రిలో అడ్మిట్ అయిన రోగులతో పాటు ప్రతిరోజు వందలాదిగా వస్తున్న రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకొని స్లాబ్ పెచ్చులు ఊడిపోతుండడంతో ఆసుపత్రిలో అడ్మిట్ అయి వార్డుల్లో చికిత్సలు పొందుతున్న రోగులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రిలో అడ్మిట్ అయిన తమకు ఆసుపత్రిలో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణంతో అవస్థలు పడుతున్నామని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. బాత్రూంల నుండి వస్తున్న దుర్వాసన భరించలేకపోతున్నామని ఆసుపత్రికి వచ్చిన తమకు రోగాలు తగ్గకపోగా, కొత్త రోగాలు వచ్చే ప్రమాదం ఉందని రోగులు వాపోతున్నారన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు స్లాబు పెచ్చులు ఊడిపోవడంతో పాటు వార్డుల్లో అక్కడక్కడ కురుస్తుండడంతో రోగులు అవస్థలు పడుతున్నారన్నారు. ఆసుపత్రి సమస్యలపై మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ను వివరణ కోరగా తాము కూడా ఆస్పత్రి సమస్యలపై అనేకమార్లు ఉ న్నతాధికారులకు, ప్రభుత్వానికి నివేదికలకు పంపించామని అయినా పట్టించుకోవడం లేదని చెప్పారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై స్పందించాలని, రోగుల అవసరాలకు తగినట్లుగా బాత్రూములు నిర్మించడంతోపాటు ప్రతిరోజు పరిశు భ్రంగా ఉంచాలని, శిథిలావస్థలో ఉన్న భవనానికి తగిన మరమ్మతులు చేయించాలని, అవసరమైన భవనాలను నిర్మించాలని, రోగులకు సరిపడా అన్ని రకాల మందులను అందుబాటులో ఉ ంచాలని, వైద్యుల కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అన్ని గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా ప్రజలకు పరిసరాల పరిశు భ్రతపై అవగాహన కల్పించాలని, అవసరమైన గ్రామాలలో వైద్య క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలందరినీ సమీకరించి ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు బలుసు ప్రమీల, కూచిపూడి శ్రీదేవి, ఖాత్య జ్యోతి, ఎడవల్లి సైదమ్మ, సరోజిని, వెంకట్రావమ్మ,హెచ్.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల సందర్భంగా బీసీ చేతి వృత్తుల వస్తువుల ప్రదర్శన, అమ్మకాలు... జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జ్యోతి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్, హెచ్ఎండిఏ గ్రౌండ్ లో బీసీ చేతి వృత్తుల వస్తువుల ప్రదర్శన, అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 25 నుంచి జూన్ 29 వరకు జరిగే బోనాల ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఎగ్జిబిషన్ లో కుమ్మరి, మేదరి, నేత/చేనేత, వడ్రంగి, కమ్మరి, పూసల వెనుకబడిన తరగతులకు చెందిన చేతివృత్తుల వారు స్వయంగా తయారు చేసినటువంటి వస్తువుల ప్రదర్శన, అమ్మకాలు ఉంటాయని, ఈ ప్రదర్శనకు అందరూ ఆహ్వానితులని, అధిక సంఖ్యలో పాల్గొనాలని బీసీ అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 15వ బెటాలియన్ లో ఘనంగా ఉ చిత కంటి వైద్య శిబిరము.

సత్తుపల్లి జూన్26(ప్రజా జ్యోతి). మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ బెటాలియన్ లోగురువారం మ్యాక్స్ విజన్, నాడు 15వ ప్రత్యేక పోలీసు పటాలము



సూపర్ స్పెషాలిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరమును ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాలపు కమాండెంట్ శ్రీ ఎన్ పెదబాబు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమమునకు బెటాలియన్ సిబ్బంది మరియు అధికారులు వారి కుటుంబ సభ్యులు అనేకమంది ఈ ఉచిత కంటి వైద్య శిబిరములో పాల్గొని వారు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమమును ఉద్దేశించి ముఖ్య అతిథి అయిన కమాండెంట్ మాట్లాడుతూ మనిషి అవయవాలలో అన్నిటికన్నా అతి ముఖ్యమైన అవయవం మన కళ్ళు అని,అటువంటి కళ్ళు లేకపోతే సృష్టిని చూడలేమని, కావున కంటి సమస్యలు ఉన్నవారందరు పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి అదనపు దళాధిపతి శ్రీ ఏ. అంజయ్య , సహాయ దళాధిపతులు ఎస్ డి రంగారెడ్డి,శ్రీధర్ రాజు, మరియు వైద్య నిపుణులు డా.దేవేందర్ , పాషా (ట్రెక్నీషియన్) శ్రీనివాస్ (కౌన్సిలర్) మరియు ఆర్ ఐలు, ఆర్ ఎస్ ఐలు పటాలపు ఇతర అధికారులు, సిబ్బంది, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాపటపల్లి పంచాయతీ కార్యాలయానికి ఫర్నిచర్ వితరణ

రఘునాథపాలెం ప్రజా జ్యోతి జూన్ 26
రఘునాథపాలెం మండల పరిధిలో ని పాపటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి మాజీ సర్పంచ్ కూరాకుల నర్సయ్య తనయుడు గోపి,ఫర్నిచర్ వితరణ చేసాడు. కార్యదర్శి చెన్ను నాగరాజు విజ్ఞప్తి మేరకు



12000 వేలు విలువ చేసే 25 కుర్చీలని గురువారం గ్రామ పెద్దల సమక్షంలో అందచేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఉద్దేశించి మాట్లాడుతూ. మన గ్రామపంచాయతీకి కుర్చీలు అందజేయడం సంతోషకరమైన విషయం,ఈ యొక్క మంచి కార్యక్రమం, అని అన్నారు.ప్రతినిధులను పలువురు కూరాకుల గోపి అభినందించారు. కార్యాలయం లో మౌలిక సదుపాయాల కల్పనకు సహకరిస్తామని పలువురు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు దుంపటి నగేష్, లచ్చయ్య, ఆరెంపుల వెంకటేశ్వర్లు, చావా రామయ్య, కొనకంటి రామ చంద్రయ్య,అప్పని శంకర్, వడ్లమూడి వెంకటయ్య, పుంయ్యూరు లక్ష్మయ్య,కొండపర్తి జగన్, చావా భద్రయ్య,చప్పు లక్ష్మి నారాయణ పాపారావు నర్సయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ రేటు కంటే అధిక మొత్తంలో ఆశీలు వసూలు

**ఈవో కి ఫిర్యాదు చేసిన.. యూత్ కాంగ్రెస్ నాయకులు**


భద్రాచలం టౌన్, జూన్ 26(ప్రజాజ్యోతి)
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకునే భక్తుల వద్ద నుంచి పంచాయతీ నిర్ణయించిన రేటు కంటే ఎక్కువ మొత్తంలో ఆశీలు వసూలు చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి ప్రదీప్ కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ చింతిరేల సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో కి ఆశీలు నిర్వాహకులపై ఫిర్యాదు చేశారు. భక్తులు చిన్న కారులు, ఆటోల ద్వారా ఆలయానికి వెళ్లే దారిలో గ్రామపంచాయతీ ఆశీలు పాట ద్వారా ప్రభుత్వం వారు నిర్ణయించిన ధర 50/-రూ వసూలు చేయవలసి ఉండగా, 100/- రూపాయలు వసూలు చేస్తున్నారని, భక్తులు ఎందుకు ఇలా వసూలు చేస్తున్నారు అంటే వారిపై దౌర్జన్యానికి దిగుతున్నారని,భక్తుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్న ఆశీలు నిర్వాహకులపై త్వరితగతిన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఈ వో కి ఫిర్యాదు చేశారు.



# రాజమహేంద్రి అంటేనే గోదావరి

- **ఎందరో మహానుభావులకు జన్మస్థానం**
- **పర్యాటక రంగంతో ఏటా 4లక్షల మందికి ఉపాధి**
- **అఖండ గోదావరికి శంకుస్థాపనలో డిప్యూటీ సిఎం పవన్**

రాజమహేంద్రవరం,జూన్26(ఆర్ఎన్ఎ): రాజమహేంద్రవరం అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పుష్కర ఘాట్ వద్ద అఖండ గోదావరి ప్రాజెక్టుకు గురువారం ఉదయం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్థానిక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాజమండ్రి అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరం అన్నారు. అలాగే డొక్కా సీతమ్మ, ఆకలి నన్నయ్యకు జన్మనిచ్చిన నేల గోదావరి ప్రాంతమని పేర్కొన్నారు. మరోవైపు రూ.430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. తీరం వెంట నాగరికత, భాష అన్నీ అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మకు జన్మనిచ్చిన నేల ఇ అని చెప్పారు. 'ఆకవి నన్నయ్యతో పాటు ఎంతో మం కళాకారులకు జన్మనిచ్చిన నేల ఇ. ఎంతో కాలంగా ఉన్న కలను సాకారం చేసే దిశగా ముందుకెళ్లడం ఆనందదాయకం. పర్యాటక రంగంలో యువతకు ఎక్కువ ఉపాధి



అవకాశాలు ఉంటాయి. ప్రాజెక్టు పూర్తయితే ఏటా 4 లక్షల మం పర్యటకులు పెరిగే అవకాశముం. శక్తిమంతమైన నాయకులు, ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగామంటే దానికి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కారణం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన ప్రత్యేక కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యటక కేంద్రాలకు పునరుజ్జీవం అందించాలని కోరుతున్నాం. రాజస్థాన్‌లో వీరులు పుట్టిన నేల నుంచే గజేంద్ర సింగ్ షెకావత్ వచ్చారు. ఆంధ్రుల పౌరుషం ఉన్న ఈ నేల స్వభావాన్ని అర్థం చేసుకుంటున్నారని పవన్ కల్యాణ్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో పర్యాటక రంగంలో యువతకు ఉద్యోగ, ఉ పాధి అవకాశాలు లభిస్తాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా అభివృద్ధి చేస్తున్నాయని ప్రశంసించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర మంత్రి షెకావత్ సహకారం అందించారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు కోసం షెకావత్ సహకారం అందించారని కొనియాడారు. ఏపీలో 974 కిలోమీటర్ల నదీ తీరం ఉందని, విదేశాల్లో నదీ తీరాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసిన విధంగా అఖండ గోదావరి ప్రాజెక్టును పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. 2035 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజమండ్రి వద్ద గోదావరిపై 127 సంవత్సరాల చరిత్ర ఉన్న హేవలాక్ రైల్వే వంతెనను టూరిజం స్పాట్‌గా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. రాజమండ్రి రూరల్ బొమ్మూరులో రూ.15 కోట్లతో నిర్మాణం చేపట్టిన సైన్స్ మ్యూజియాన్ని కేంద్ర మంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. అలాగే దివాన్ చెరువు వద్ద రూ.30 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన చేయనున్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వస్తున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ రహితంగా నిర్వహిస్తున్నామని, తాగునీటికి ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పుష్కరఘాట్ వద్ద గజ ఈతగాళ్లు, రెస్క్యూ బోట్లను అందుబాటులో ఉంచామన్నారు.

## ప్రీ హియరింగ్ క్యాంప్ !

నేరెడ్మెట్, జూన్ 26 (ప్రజాజ్యోతి): నేడు హెలెన్ కెల్ల ర్ జయంతి వేడుకల సందర్భంగా ప్రీ హియరింగ్ చెకప్ నేరెడ్మెట్ లోని హెలెన్ కెల్ల ర్ విద్యా సంస్థల లో జరుపబడుతుంది అని ఆ విద్యా సంస్థల చైర్మన్ లయన్ పఠాన్ ఉమ్మార్ ఖాన్ తెలిపినారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హెలెన్ కెల్ల ర్ 145 జయంతి సందర్భంగా ఈ రోజు ఉదయం 10 గంటల నుండి జులై 4 వ తేది వరకు ఉచితంగా చెవి వినికిడి లోపం, నత్తి, సరిగ్గా మాట్లాడలేని స్థితి, చెప్పింది అర్థం కాని స్థితి, చదువులో వెనుకబడి ఉండుట, మొండి తనం, బుద్ధి మద్యత, అర్టిజం లాంటి సమస్యలకు నిపుణులతో ఉచితంగా చికిత్స చేయబడును అని తెలిపినారు



## ప్రజా ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికై కృషి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ జూన్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రజా ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికై కృషి చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం అయన నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, అప్పాజీపేట గ్రామంలో అప్పాజీపేట నుండి మిర్లోని గూడెం వరకు కోటి



రూపాయల సిఆర్ఆర్ నిధులతో నిర్మించనున్న బి టి రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం చెప్పినదే కాకుండా చెప్పని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ముఖ్యంగా అన్ని గ్రామాలలో రహదారి సౌకర్యంతో పాటు, చెరువుల పటిష్టత వంటివి చేపట్టడం జరిగిందని, రైతు సంక్షేమంలో భాగంగా రుణమాఫీ, రైతు భరోసా, రైతులకు మద్దతు ధర కల్పించడం, సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నమన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీలను అమలు చేశామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పరిమితి 10 లక్షల వరకు పెంచడం, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ చెరువు కట్ట పటిష్టతకు అంచనాలను రూపొందించి పంపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఈ ఈ గిరిధర్, డి ఈ రమేష్,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులువెంట ఉన్నారు.

## ఖాన్ ఇస్కాన్ మియాపూర్ ఆధ్వర్యంలో ఈనెల 28న జగన్నాథ రథయాత్ర

హైదరాబాద్,జూన్26(ప్రజా జ్యోతి) అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ మీయాపూర్ కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 28 న జగన్నాథ రథయాత్ర నిర్వ హిస్తున్నామని మియాపూర్ ఇస్కాన్ టెంపుల్ అధ్యక్షులు శ్రీరామదాసు ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుజి మాట్లాడుతూ ఈనెల 28న మధ్యాహ్నం రెండు గంట లకు హైదరాబాద్, చందానగర్ లోని ఆర్ఎస్ బ్రదర్స్ వద్ద ఈ రథయాత్ర ప్రారంభ మవు తుం దని అన్నారు.ఈ రథయాత్ర మదీనాగూడ, అల్విన్ క్రాస్ రోడ్, మియాపూర్ క్రాస్ రోడ్, జెపి నగర్, వీధుల గుండా కొన సాగుతూ విశ్వనాథ గార్డెన్ వద్ద ముగుస్తుందని పేర్కొ న్నారు. ఈ రథయాత్ర దారి పొ డవునా భక్తుల సౌకర్యార్థం తా గునీరు, పులిహోర ప్రసాదం అందజేయడం జరుగుతుంద ని, ఈ యాత్రలో వివిధ రకాల సైకీర్తనలతో, నృత్యాలతో ఆద్యాత్మిక శోభ సంతరించు కునేలా ఏర్పాట్లు చేస్తున్నామ ని తెలిపారు. అదేరోజు సా యంత్రం 6:00 నుండి రాత్రి 10 గంటల వరకు విశ్వనాథ గార్డె న్ లో సమావేశం ఉ ంటుందని, ఇందులో ఆధ్యాత్మిక సాంస్కృ తిక కార్యక్రమాలు, ప్రభుజీల ప్రసంగాలు ఉ ంటాయని, అనం తరం భక్తులకు అన్నదన ప్రసా దం వితరణ ఉంటుందని తెలి పారు. రథయాత్ర సమావేశం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని శ్రీరామదాసు విజ్ఞప్తి చేశా రు.

## ఆదివాసీల హక్కుల బాధ్యత మంత్రి సీతక్కదే

మొదటిపేజీ తరువాయి..

ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తరతరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న ప్రజలను అరెస్టులు, కేసుల బెదిరింపులతో గూడేలను ఖాళీ చేయించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆదివాసీ బిడ్డ, మాజీ నక్సలైట్గా ప్రాచుర్యంలో ఉన్న సీతక్క సొంత నియోజకవర్గంలో ఈ విధంగా జరగడం సిగ్గుచేటు, అవమానకరమని అన్నారు. రేవంత్రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ ఎందుకు ఆదివాసీల గురించి మాట్లాడడం లేదనేది అందరూ మాట్లాడుకుంటున్నారని తెలిపారు.

# గుర్తింపు కరువాయె..

### కార్యకర్తలారా.. తస్మాత్ జాగ్రత్త..!

### కష్టాలు మీకు.. సుఖాలు వాళ్లకా..? పైకి చెప్పేదొకటి.. లోపల మరొకటి..!



### అండగా ఉంటామని చెప్పి వదిలేస్తుంటారు..

### క్షేత్రస్థాయిలో శ్రమించేది మీరు.. క్రెడిట్ వాళ్లకా..!

### కార్యకర్తల భుజాలపై తుపాకిపెట్టి ఎదుటివారిని కాలుస్తుంటారు!

ఏ రాజకీయ పార్టీకైనా కార్యకర్తలు ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బలమైన కార్యకర్తలుంటేనే ఆ పార్టీ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్తుంది. ప్రజలు ఆశీర్వదిస్తే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఈ నేపథ్యంలోనే ప్రధాన రాజకీయ పార్టీలన్నీ తమ కార్యకర్తలను పెంచుకునేందుకు ప్రయత్నిస్తుంటాయి. అయితే, ఈ క్రమంలో కొందరు రాజకీయ పార్టీల నాయకులు.. ప్రధానంగా కార్యకర్తలను నమ్మించి నడిరోడ్డు మీద వదిలేసే పరిస్థితులుంటాయని రాజకీయ పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఎన్నికలకు రోజుల వ్యవధి ఉన్న క్రమంలో కార్యకర్తలను క్షేత్రస్థాయిలో పని చేసేలా ప్రోత్సహించి క్రెడిట్ మాత్రం తాము కొట్టేసే ఆలోచనలు చేస్తుంటారని వివరిస్తున్నారు. కాబట్టి కార్యకర్తలు రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనే ముందు తమ బాగోగులు, ఆర్థిక స్థితిగతులు జర ఆలోచించుకుంటే మంచిదని కొందరు రాజకీయ పరిశీలకులు సూచిస్తున్నారు. ఈ మధ్య కాలంలో కొందరు తమ నాయకుల మెప్పు కోసమో లేక ఇంకేమైనా కారణంతో సోషల్ మీడియా, వాట్సప్ లాంటి ప్లాట్ ఫాంలలో పరిమితికి మించి రాజకీయ ప్రత్యర్థులతో నువ్వా నేనా అనట్లుగా విమర్శలు ఆరోపణలు చేస్తూ ప్రజల మధ్య గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్నారు. దీనిపై నాయకులు కావచ్చు అధికారులు కావచ్చు కొంత కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనే చెప్పాలి. ఇలాంటి పరిణామాలతో వనపర్తి రాజకీయాలలో మాత్రం ఎన్నడు లేని వింత పోకడలు విలువలు లేని రాజకీయాలు ఉత్పన్నం అవుతున్నాయనీ ప్రజలు గుసగుసలాడుతున్నారు.

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 26 (ప్రజా జ్యోతి):** ప్రస్తుతం వనపర్తిలో పలు పార్టీల కార్యకర్తల విషయానికొస్తే రాజకీయక్షేత్రస్థాయిలో శ్రమించేది వీరు.. క్రెడిట్ నాయకులకా.. కార్యకర్తల భుజాలపై తుపాకిపెట్టి ఎదుటివారిని కాలుస్తుంటారు! తమ నాయకుడే గొప్ప అని భావించే కార్యకర్తలు ఒక సారి ఆలోచించుకోవాల్సిందే...! 'ఒడ్డు దాటేదాక ఓడ మల్లన్న.. ఒడ్డు దాటాక బోడ మల్లన్న' అనే తెలుగు సామెత అందరికీ తెలిసే ఉంటుంది. దీని అర్థం వివరంగా చెప్పాల్సిన అవసరం కూడా లేదు. ఈ సామెత కొందరు రాజకీయ పార్టీల నేతలకు చక్కగా సరిపోతుందని చెప్పొచ్చు. కొందరు రాజకీయ పార్టీల నాయకులు తమ అవసరాలకు కార్యకర్తలను పణంగా పెడుతుంటారు. వారిని పావులుగా మార్చి రాజకీయ చదరంగంలో చక్రం తిప్పుతుంటారు. ఈ సంగతి తెలియని కార్యకర్తలు తమ నాయకుడే గొప్ప అన్న భ్రమలో ఉండి వారి కోసం సర్వం ధారపోస్తుంటాడు. తీరా కష్టం సమయానికి వచ్చే సరికి రాజకీయ నాయకుడు ఆదుకోవడానికి ముందుకురాడు. దాంతో కార్యకర్త దివాళా తీస్తుంటాడు. ఆ సయమంలో ఆదుకునేందుకు ఎవరూ ముందుకురారు. అలా వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు ఇబ్బందులో పడ్డ సందర్భాలు బోలెడు ఉన్నాయి. దాదాపుగా రాజకీయ పార్టీల కార్యాచరణను క్షేత్రస్థాయిలో అమలు చేసేది కార్యకర్తలే. ధర్నాలు, నిరసనలు, ఆందోళన, కార్యాలయాల ముట్టడి, నిరాహార దీక్షలు ఇలా ఒక్కటేమిటీ.. ఆయా పార్టీల పెద్దలు ఏ నిర్ణయాలు తీసుకున్నా వాటిని తుచా తప్పకుండా ప్రజల్లోకి తీసుకెళ్లేది కార్యకర్తలే. ఎండనకా, వాననకా, నీడనకా, రోడ్లపైన, ప్రజల మధ్య ఉండి కార్యకర్తలు తెగ కష్టపడుతుంటారు. తమ నాయకుడి కంట పడాలని అనుకుంటారు. అయితే, కార్యకర్తలు ఎంత కష్టపడినా క్రెడిట్ మాత్రం నాయకులకే దక్కుతుండటం గమనార్హం. కార్యకర్తలకు అండగా ఉ ంటామని కొందరు నేతలు చెప్తుంటారు. కానీ, ఆ తర్వాత వారు అసలు దొరకరు. కొన్ని రాజకీయ పార్టీలు.. క్షేత్రస్థాయిలో కార్యకర్తల భుజాల మీద తుపాకీ పెట్టి ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు సంధించడంతో పాటు విమర్శలు చేస్తుండటం మనం గమనించొచ్చు. ఈ సందర్భంలో బలయ్యేది కార్యకర్తలే అని గుర్తెరగాలి. అయితే, తాము బలి అవుతున్నామనే సంగతి కార్యకర్తలకు అసలు తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. దాంతో కార్యకర్తలు తమ నాయకుడే గొప్ప అనే భ్రమలోనే బతికేస్తుంటారు. ఈ నేపథ్యంలో కార్యకర్తలు నిరంతరం అప్రమత్తంగా ఉ ండాలని రాజకీయ పరిశీలకులు సూచిస్తున్నారు. ఆయా పార్టీలకు మూలస్తంభాలుగా ఉన్న కార్యకర్తలు తమ నేతల తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండటం మంచిదని చెప్తున్నారు. నేతలను ఎన్నికల్లో గెలిపించడంతో పాటు వారి బలం పెంచడంలో కీలక పాత్ర పోషించిన కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని నాయకులపై ఒత్తిడి తెచ్చే స్థాయికి ఎదగాలంటున్నారు. అలా అయితేనే నేటి ఎన్నికల రాజకీయ చదరంగంలో కార్యకర్తలు మనగలిగే పరిస్థితులు ఉంటాయని కొందరు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 26 (ప్రజాజ్యోతి): యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం



కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి.మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.చెడు అలవాట్ల వైపు ఆలోచన వస్తే తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలి.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మరియు కామారెడ్డి జిల్లా ఉన్నత అధికారులు అందరూ , వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు ర్యాలీ లో పాల్గొన్నారు.డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉ ద్యమించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హితవు పలికారు. గురువారం జిల్లా సంక్షేమ శాఖ, పోలీస్, మద్య నిషేధ మరియు ఆబ్కారీ శాఖ సమన్వయంతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ , జిల్లా జడ్జి వరప్రసాద్ సివిల్ జడ్జి నగరాని , అదనపు ఎస్పీ నరసింహా రెడ్డి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి , జిల్లా మద్య నిషేద మరియు ఆబ్కారీ అధికారి బి. హనుమంతరావు, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల , కామారెడ్డి ఆర్డీవో వీణ, కామారెడ్డి డిఇఓ రాజు, కామరేడ్డి తాసిల్దార్ జనార్దన్ జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, తో కలిసి సీఎస్ఐ చర్చి నుండి కళాభారతి ఆడిటోరియం వరకు ర్యాలి నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, పోలీస్ సిబ్బంది ఆశా వర్కర్లు, మహిళలు, ఉ పాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొనగా సీఎస్ఐ చర్చి నుండి కళాభారతి ఆడిటోరియం వరకు డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ఉ త్సాహభరితంగా కొనసాగింది.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని, మనం చెడు అలవాట్లకు



గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని, ఇది గుర్తుంచుకొని యువత మెలగాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మత్తు పదార్థాలు సేవించడం వల్ల మనుషులు విచక్షణ కోల్పోయి అనేక నేరాలు చేస్తున్నారని , అనేక కేసులు మత్తు పదార్థాల వలన నమోదు అవుతున్నాయని తెలిపారు.నేటి యువతరం డ్రగ్స్ వాడడం, ఇతరులను వాడనీయం, అనే నానుడితో ముందుకు పోతూ మత్తు పదార్థాలు సేవించిన వారి వివరాలు తెలిస్తే 1908 సమాచారం అందించాలని , సైబర్ నేరాలు అరికట్టేందుకు (1930) సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా యువతకు పలు సూచనలు సలహాలు అందించారు.ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి వరప్రసాద్ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఎవరైనా మత్తు పదార్థాలు సేవిస్తే మా దృష్టికి తీసుకునిరావలని,సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉ ంచుతామన్నారు ,అలాగే టోల్ ఫ్రీ నెంబర్,1908, 1933,1446, లకు కాల్ చేసి సమాచారం ఇవ్వమని పేర్కొన్నారు. తదనంతరం గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్, ఎక్సైజ్ శాఖ, అధికారులు,జిల్లా సంక్షేమ శాఖ ఆధికారులు విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు బాగుండాలంటే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దు

**కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగింది, స్టూడెంట్స్ డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారు**

**విద్యార్థులు, యువత సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, అవసరమైతేనే వాడాలని, చదువుపైనే దృష్టి పెట్టాలి**

**రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**జిల్లా పోలీస్ యంత్రాంగం, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలు**

నల్గొండ జూన్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి): భవిష్యత్తు బాగుండాలంటే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా ఎన్ జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన





ర్యాలీని ఆయన ఎన్ జి కళాశాల వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ క్లాక్ టవర్ చేరుకున్న అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందని, స్టూడెంట్స్ డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని, తెలంగాణలో డ్రగ్స్ అన్నదే ఉ ండరాదని, విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కట్టిస్తున్నామని, ఇందులో భాగంగా నల్గొండలో 34 కోట్లతో స్కిల్ సెంటర్ కట్టిస్తున్నామన్నారు. త్వరలోనే సి ఎం తోదీనిని ప్రారంభిస్తామని, డ్రగ్స్ వాడే వారిని తరిమి కొట్టాలని, విద్యార్థులకు లైఫ్ టర్నింగ్ టైం అని, 20 ఏండ్ల వరకు చదువు, స్పోర్ట్స్, యోగ పై దృష్టిపెట్టాలని, కోరారు. విద్యార్థులు, యువత సెల్ ఫోన్ కు దూరంగా ఉ ండాలని, అవసరమైతేనే వాడాలని, చదువుపైనే దృష్టి పెట్టాలని చదివి పోటీ పరీక్షలు రాస్తూ ఉ ద్యోగాలు పొందాలని, ప్రకాశం బజార్ లో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల నిర్మిస్తున్నామని, డిజిటల్ తరగతుల తో పాటు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.

భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్ కు దూరంగా ఉ ండాలని, విద్యార్థులకు ఎం కావాలన్న ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా, మంత్రిగా సహకారం అందిస్తామన్నారు.

డ్రగ్స్ కు వ్యతిరేకంగా చురుకుగా ఉండాలని, హైద్రాబాద్ లో డ్రగ్స్ పై కఠిన చర్యలుతీసుకొంటున్నామని, ఎక్కడికక్కడే కట్టడి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల కు దూరంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ మిషన్ పరివర్తన కింద వారం రోజులపాటు మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత ఒక్కసారి డ్రగ్స్ తీసుకుంటే బానిసలు అవుతారని, అందువల్ల తీసుకోవద్దని, డ్రగ్స్ పై చేస్తున్న యుద్ధంలో అందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం అందితే డయల్ 100 కు ఫోన్ చేయాలని ,డ్రగ్స్ వల్ల కుటుంబాలే నాశనం అవుతాయని అన్నారు. నల్గొండ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లా చేద్దామని





పిలుపునిచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనలోఅందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ వాడడం చట్టరీత్య నేరమని, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దనికోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆదనపు ఎస్పీ రమేష్, డి డబ్ల్యుఓ కృష్ణవేణి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డి ఈ ఓ భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి,ఎస్ పిలు కార్యక్రమంలో పాల్గొన్న వారితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967